## మంచిమాట

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.



TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 19 మంగళవారం, జనవరి 20, 2026 , పేజీలు - 12 వెల : 2/-




## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

- పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్
- ఉగ్రవాద నిర్మలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ

**న్యూఢిల్లీ,జనవరి19 :** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కి బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు మిగతా2లో...

# వనదేవతల గద్దెలు దేదీప్యమానం

**మేడారం,జనవరి19 :** ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి - ఆలయంలో నూతనంగా నిర్మించిన గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని పునఃప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - ఆలయం చుట్టూ ఆకట్టుకుంటున్న గిరిజన శిల్పాలు మేడారంలో నూతనంగా నిర్మించిన అమ్మవారి గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులకు అంకితం చేశారు. ఆదివాసీ సంస్కృతి ఉట్టి పడేలా అత్యద్భుతంగా పునర్నిర్మాణం చేసిన ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి పొందిన మేడారం మహా జాతరను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు.ఆదివారం రాత్రి మేడారంలో బస చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. పునర్నిర్మాణం చేసిన ఆలయంలో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని ప్రారంభించారు.

తొలుత అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్ప రూపం దిద్దుకుంది. చారిత్రక కట్టడాల తరహాలో అద్భుత కట్టడం ఆవిష్కృతమైంది. సమ్మక్క-సారలమ్మ మహాజాతర మిగతా2లో...

### వనదేవతల గద్దెలు దేదీప్యమానం

మేడారంలో పైలాన్ ఆవిష్కరించి,గద్దెలను పునః ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మేడారాన్ని అభివృద్ధి చేయడం నా అదృష్టం



## పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

- తెలంగాణ హైకోర్టు విచారణ... ఫిబ్రవరి 25కు వాయిదా




2లో

## బిజెపి నూతన అధ్యక్షుడుగా నితిన్ నబీన్

● నితిన్‌కు మద్దతుగా నామినేషన్లు ● పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవ ఎన్నిక ● నేడు ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ,19 :** భారతీయ జనతా పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. పార్టీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన నేత నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నామినేషన్లు అన్నీ ఆయన ఒక్కరి పేరుమీదే దాఖలు అయ్యాయి. నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఢిల్లీలో నితిన్ ప్రమాణ మిగతా2లో...

## ఏడాదిన్నరలో రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు

● ఏపీ ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి



**అమరావతి,జనవరి19:** తెలుగువారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ ఐటిశాఖ మంత్రి లోకేశ్ ఆకాం క్షించారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లా డుతూ..సముద్రాలు దాటి వచ్చినా మన సంప్ర దాయాలు కొనసాగిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల మిగతా2లో...

## సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష


- 8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే
- కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం
- మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ



**హైదరాబాద్,జనవరి19 :** సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత మిగతా2లో...

## అరబ్ అధ్యక్షుడు షేక్ రాక

- స్వయంగా వెళ్లి స్వాగతించిన ప్రధాని మోడీ





**న్యూఢిల్లీ,జనవరి19 :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా దిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ మిగతా2లో...

## నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

● అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు

● పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న




**హైదరాబాద్,జనవరి19 :** నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచ కాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమిషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

● ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్‌కు ఉత్తమ్



**హైదరాబాద్,జనవరి19 :** తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్య తలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించ నున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆదిలాబాద్‌కు మాత్రం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలో నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మల్కాజిగిరి - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల - శ్రీధర్ మిగతా2లో...

## ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా...

బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి



2లో

# నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు. కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు.

రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.

# వనదేవతల గద్దెలు దేదీప్యమానం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణ పనులు చరిత్రలోనే ఓ మైలు రాయిగా నిలిచిపోయేలా సర్కార్ చేపట్టింది. రాతిశిలలతో అభివృద్ధి పనులకు ప్రాణం పోయగా, 4 వేల టన్నుల గ్రానైట్‌పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసేలా 7 వేల చిత్రాలను హృద్యంగా చిత్రీకరించారు. సెప్టెంబర్ 23న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టగా మూడు నెలల వ్యవధిలోనే పనులను పూర్తి చేశారు. సమ్మక్క సారలమ్మ చరిత్ర, పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను కళ్లకు కట్టినట్టుగా నిర్మాణాలు చేపట్టారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ చరిత్రను కళ్లకు కట్టే విధంగా వందల ఏళ్లు చెక్కు చెదరకుండా పనులు పూర్తి చేశారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకార నిర్మాణాన్ని పూర్తి చేశారు.

వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం, వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలు చెక్కారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు అబ్బుర పరుస్తున్నాయి. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల చిత్రాలను ఏర్పాటు చేశారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ,÷ళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు. తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

**ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా...**

**బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి**

**ఖమ్మం,జనవరి19:** రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చి స్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగ దారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవ డానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

# స్పీకర్‌పై బిజెపి కోర్టు ధిక్కరణ కేసు

**• నోటీసులు జారీ చేసిన సుప్రీం**

**హైదరాబాద్,జనవరి19 :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయడంతో.. సర్వోన్నత న్యాయస్థానం ఆ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అయితే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ అమలు చేయలేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ వేశారు. దాంతో సమాధానం చెప్పాలంటూ స్పీకర్‌కు సంజయ్ కరోల్ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. అదేవిధంగా మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ పిటిషన్‌లతో జతచేసింది. అన్ని పిటిషన్‌లపై కలిపి విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేసింది.



# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కి స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# అరబ్ అధ్యక్షుడు షేక్ రాక

(మొదటి పేజీ తరువాయి)

ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే దిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది. సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అల్ నహ్యాన్‌కు ప్రధాని మోదీ చెక్కతో కళాత్మకంగా రూపొందించిన ఓ పెద్ద ఊయలను కానుకగా ఇచ్చారు. దీన్ని గుజరాత్‌లో తయారు చేశారు. ఇద్దరు నేతలూ కలిసి కాసేపు ఆ ఊయలపై కూర్చుని సంభాషించుకున్నారు. అదేవిధంగా తెలంగాణలో తయారు చేసిన వెండి పె÷-టటెలో కశ్మీరీ పశ్మీనా శాలువాను బహుమతిగా ఇచ్చారు. అల్ నహ్యాన్ తల్లికి కూడా పశ్మీనా శాలువాతోపాటు కుంకుమ పువ్వు అందజేశారు. ఇరాన్- అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.

# బిజెపి నూతన అధ్యక్షుడుగా నితిన్ నబీన్

(మొదటి పేజీ తరువాయి)

స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ నేతలు పరిశీలించారు. భారతీయ జనతా పార్టీకి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. బిహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్ ను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నేతగా నబీన్ గుర్తింపు పొందా రు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ ఎంపిక చేయడంతో పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు ప్రధాని మంత్రివర్గంలోనూ భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతు న్నారు. ఇదే సమయంలో 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. 55ఏళ్ల లోపు వయ సున్న నేతలకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించబోతున్నారనే ప్రచారం జరుగుతోంది.

# ఏడాదిన్నరలో రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు అని లోకేశ్ అన్నారు. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్ఆర్ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

(మొదటి పేజీ తరువాయి)

నాగేశ్వరరావు, ఖమ్మం-కొండా సురేఖ, మహబూబాబాద్ - పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ - దామోదర రాజనరసింహ, జహీరాబాద్ - అజారుద్దీన్ మెదక్ - వివేక్ వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ - వాకిటి శ్రీహరి, నల్గొండ - అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి - సీతక్క, వరంగల్ - పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి - జూపల్లి కృష్ణారావులను నియమిచారు. తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వీరు కృషి చేయాల్సి ఉంటుంది.

# పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

**హైదరాబాద్,జనవరి19:** కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరఫున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై÷ల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- 109 దరఖాస్తుల రాక



చర్చ:-కరీంనగర్ బ్యూరో :ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. మొత్తం దరఖాస్తులు 109 వచ్చాయి. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అందించి, నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పరిహారం చెక్కు అందించిన ఇంచార్జి కలెక్టర్సెర్ప్ లో సీసీ గా విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిహారం చెక్కును అందజేశారు. ఇల్లంతకుంట మండలంలో సెర్ప్ లో సీసీ సదయ్య మరణించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ స్త్రీనిధి ద్వారా రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కును సదయ్య భార్య మంద సరళ కు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.
కార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ గీత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, స్త్రీనిధి ఆరచవతీతీచం భూ కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్



చర్చ :-కరీంనగర్ బ్యూరో : తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వర డిగ్రీ,పీజీ కళాశాలలో రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఎసచవతీతీచరచవతీతీచర్ కళాశాల తెలుగు విభాగం సహకారంతో సహకారంతో సోమ, మంగళవారాల్లో ఈ కార్టూన్ల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలలకు చెందిన వివిధ కార్టూనిస్టుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. యువతను కార్టూనిస్టులుగా ప్రోత్సహించాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కార్టూనిస్టులు పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, రిప్రెజెంటివ్ పర్సన్ కళ్యాణం శ్రీనివాస్, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, తెలుగు విభాగం అధ్యాపకులు, కార్టూనిస్టులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్ ..

- ఇంచార్జి ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది
- కాంగ్రెస్ అంటే పేదల పార్టీ,ఇలాంటి పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్న



చర్చ :-కరీంనగర్ బ్యూరో :మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని,హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ సీనియర్ డాక్టర్ సురంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని,ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని డాక్టర్ సురంజన్ అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొందపెడ్తరు

- బీఆరచవతీతీచస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



చర్చ, వైరా: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొందపెట్టడం ఖాయమని వైరా నియోజకవర్గ బీఆరచవతీతీచస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు హెచ్చరించారు. బీఆరచవతీతీచస్ అంటే తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవమని, అలాంటి పార్టీ గద్దెలు కూల్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గద్దెలను ప్రజలు కూల్చే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.
తెలంగాణలో ఉన్న కొద్దిమంది ఓట్ల కోసం టీడీపీ గురించి సీఎం రేవంత్ రెడ్డి మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. టీడీపీ ఇండియా కూటమిలో ఉన్నదా ఎన్డీఏ కూటమిలో ఉన్నదా? అని ప్రశ్నించారు. అసలు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనా టీడీపీనా తేల్చుకోవాలని సూచించారు. ఓట్ల కోసం నాటకాలు ఆడితే అన్నిసార్లు ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకమని చురకలంటించారు. సీఎం హోదాలో ఉండి చిల్లరకూతలుకూయడం రేవంత్ మానసికస్థితికి అద్దం పడుతుందని ఎద్దేవాచేశారు. సహచర మంత్రులతో ఉన్న విభేదాలతో ఏం చేయాలో తెలియక, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ వ్యాఖ్యలు చేసినట్టు పేర్కొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్





చర్చ:-కరీంనగర్ బ్యూరో :ఈ నెల 26వ తేదీన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు. గ్రౌండ్ లో పారిశుధ్య పనులను సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, జాతీయ భావం పెంపొందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.
కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు ఉన్నారు.

# తొలి విడుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రత్యేక చర్యలు





చర్చ:- మానకొండూర్ :బెజ్జంకి,చీలాపూర్ లో గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లితొలి విడుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేపట్టిందని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. బెజ్జంకి మండల కేంద్రంతో బండిపెల్లి రాజవ్వ-మల్లేశం, చీలాపూర్ గ్రామంలో కత్తి కనుకవ్వ-బాలయ్య గార్ల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఉండగా, ఇప్పటికే కొన్ని లో కొన్ని స్లాబ్ వరకు రాగా మరికొన్ని వివిధ దశలలో ఉన్నాయని, ఉగాది నాటికి లక్ష ఇళ్లలో గృహప్రవేశాలు జరిపించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్? నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుందని, ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వం త్వరలో శుభవార్త చెప్పబోతుందన్నారు.అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ కళ్యాణం శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అత్తరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు బి.రాజు, పి.ఉమేష్, బైర సంతోష్, పులి సంతోష్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు. 70 మందికి చెక్కుల పంపిణీబెజ్జంకి మండలానికి చెందిన 70 మందికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం వాటిని లబ్ధిదారులకు అందజేశారు. వీటిలో 41 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆరచవతీతీచఫ్) నుంచి 10 లక్షల 49వేల రూపాయలు మంజూరు కాగా, 29 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బెజ్జంకి మండలానికి ఇప్పటి వరకు 23 విడుతల్లో సీఎంఆరచవతీతీచఫ్ చెక్కులు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సహాయం నిరుపేదలకు ఆసరా కల్పిస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ల కింద ప్రభుత్వం అందించే సహాయం ఆడబిడ్డల తల్లిదండ్రులకు వరం లాంటిందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ కళ్యాణం శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అత్తరవేణి పోచయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. పులి కృష్ణ జన్మదిన వేడుకలు
బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పులి కృష్ణకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి చొరవతో అభివృద్ధిలో జగిత్యాల



- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



చర్చ, జగిత్యాల: ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారం, తీసుకొంటున్న చొరవతో జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 134 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 34 లక్షల రూపాయల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి తో పాటు సంక్షేమం పథకాలు అమలు అవుతున్నాయనిపట్టణంలో త్వరలో 50పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం కానుందన్నారు. మరికొద్ది రోజుల్లోనే 204 కోట్ల తో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ చేయనున్నామని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.5 కోట్ల రూపాయలతో మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులు వేగం గా జరుగుతున్నాయన్నారు.జిల్లా కేంద్రంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ మంజూరు తో వృత్తి విద్యా విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.పట్టణంలో నీటి కొరతకు నూతన ట్యాంక్ ల నిర్మాణం చేపట్టడం జరిగింది ముఖ్యమంత్రి చొరవతో జగిత్యాలకు 62.5 కోట్ల నిధులు మంజూరు కాగా మౌలిక సదుపాయాలు కల్పన కి కృషి చేస్తానన్నారు. వచ్చే నెల నుండి పనులు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్మోహన్, పట్టణ నాయకులు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, గట్టు సతీష్, దామోదర్ రా వు, చెట్పల్లి సుధాకర్, క్యాదసు నాగయ్యా, బాలే శంకర్, తాజా మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, తదితరులున్నారు.

# 44వ డివిజన్ ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ



చర్చ, కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్?లో బీజేపీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది.44వ డివిజన్ కార్పొరేటర్?గా పోటీ చేయబోతున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు సోమవారం శ్రీనగర్ కాలనీలోని తన స్వగృహం నుండి గాంధీనగర్ వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,44వ డివిజన్?లో ప్రజల నుండి బీజేపీకి అనూహ్యమైన స్పందన లభిస్తోందని, ప్రజలు స్వచ్ఛందంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఆదరిస ్తున్నారని తెలిపారు. అభివృద్ధి అంటేనే బీజేపీ -- బీజేపీ అంటేనే అభివృద్ధి అని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో "సబ్?కా సాథ్ -- సబ్?కా విశ్వాస్ -- సబ్?కా వికాస్" నినాదంతో దేశ ప్రజలందరినీ సమాన దృష్టితో చూస్తూ, భారత్?ను ప్రపంచంలోనే అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చేస్తున్న పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. పాల్వంచ పట్టణంలో గత సుమారు 27 సంవత్సరాలుగా మున్సిపల్ ఎన్నికలు లేకపోయినా, ఎన్నికలు ఉన్నా లేకున్నా మున్సిపల్ పరిధిలోని అనేక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన చరిత్ర తమదని తెలిపారు.అందుకే సోమవారం ప్రచారంలో ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేస్తూ, ఆశీర్వదిస్తున్నారని అన్నారు.పాల్వంచ మున్సిపల్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లేని ప్రాంతాలు, పారిశుధ్య లోపం ఉన్న ప్రాంతాల్లో గత పది సంవత్సరాలుగా మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి రోడ్లు, కాలువలు, వీధి దీపాలు మరియు పారిశుధ్య పనులు చేయించినందుకు ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదిస్తున్నారని చెప్పారు.44వ డివిజన్?లో బీజేపీ జెండా ఎగరటం ఖాయం అని పొనిశెట్టి వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారుఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు బుడగం రవి కుమార్, గార్లపాటి కిరణ్, ఆగారెడ్డి రాంరెడ్డి, డి కిన్నెర శ్రీను, కొత్తపల్లి విజయ్, బొల్లెపోగు నాగేశ్వరావు, బాబు, అశోక్, ప్రశాంత్, లక్ష్మణ్, సంతపల్లి శేఖర్, బాలాజీ నాయక్, వరలక్ష్, సునీత, రమణ, లక్ష్మి, మంగ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించాలి

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





చర్చ :-కరీంనగర్ బ్యూరో : ప్రత్యేక అధికారులు జిల్లాలోని ప్రతి పాఠశాలను సందర్శించి అక్కడి మౌలిక వసతులు సహా పలు అంశాలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు జిల్లాలోని ప్రతి పాఠశాలను ప్రత్యేక అధికారులు సందర్శించాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, ప్రత్యేక తరగతులు, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు, విటమిన్ గార్డెన్ నిర్వహణ, ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు వినియోగిస్తున్నది లేనిది పరిశీలించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేయాలని ఆదేశించారు. టాయిలెట్, తాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించి ఏవైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వర్షపు నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు ఎక్కడెక్కడ జరిగాయో వాటికి సంబంధించిన ఫోటోలను జిపిఎస్ ద్వారా నిర్దిష్ట వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేయాలని, నిర్దిష్టమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విటమిన్ గార్డెన్ల నిర్వహణ, సాయంకాలం తరగతులను ప్రత్యేక అధికారులు పరిశీలించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఐదు క్లబ్బులు ఏర్పాటు చేశామని, వాటి పనితీరును తెలుసుకోవాలని అన్నారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

**'ప్రజావాణి' కి 250 దరఖాస్తులు**

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. మొత్తం 250 దరఖాస్తులు వచ్చాయి.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**- పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం**
**- గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎసచవతీతీచం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు19-01-2026 నుండి 23-01-2026 వరకు,03-02-2026 నుండి 07-02-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.
సోమవారం ప్రారంభమైన తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు.
శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు.గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పోస్ట్ ఆఫీస్‌లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్ఎస్‌పీఎస్ (బీమా) పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు.జిల్లాలో అనేక అందమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు, సహజ వనరులు, విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు.సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా,గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వ చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశు సంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు.గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్?రత్ వలి, ఏపీవో రంగ, ఎస్?బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు



చర్చ:వైరా : వైరా రిజర్వాయర్ సందర్శనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ కార్మిక చైర్మన్ కే శ్రీనివాసరెడ్డికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయనను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా టీయూ డబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ
రాష్ట్ర నాయకులు మాటేటి వేణు గోపాల్ ను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు ఈ కార్య క్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సం ఘం నాయకులు ఏపూరి రాజారావు ఎక్కిరాల శ్రీనివాసరావు అక్కి శెట్టి రవితేజ సూతకాని శ్రీకాంత్ గొల్లమండల విజయ్ హతావుళ్ళ సీతారాములు ప్రశాంత్ మహేష్ నాగరాజు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# రహదారి నియమాలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

● పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



చర్చ,గోదావరిఖని:రోడ్డు భద్రతా నియామాలు పాటిస్తూ, ప్రమాదాల నివా రణకు ప్రతి వాహనదారుడు కృషి చేయాల ని పెద్దపల్లి డిసిపి బి రాంరెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజున బ్లాక్ స్పాట్ల సందర్శన మరియు ప్రజలు, వాహనదారులతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాగంగా సోమవారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్?తొ కలిసి మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్న రహదారుల బ్లాక్ స్పాట్లను సందర్శించి, ప్రజలు మరియు వాహనదారులతో మాట్లాడి ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రమాదాలను నివారించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించి గమ్యాన్ని చేరుకునేలా ప్రజల్లో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్?ను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి సారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లు ,,,ఇతర వాహన దారులు సీట్?బెల్ట్?ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు, కమాన్?పూర్ ఎస్సై రమేష్, ఎస్సై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయకొండను పర్యట క్షేత్రంగా మార్చాలి






చర్చ:- కోహెడ :ప్రకృతి రమణీయమైన సుందరమైన సింగరాయకొండను పర్యటన క్షేత్రం ఏర్పాటు చేయాలి.శ్రీ శ్రీ ప్రతాప సింగరాయ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకునిపంచామృతలతో అభిషేకం చేసి పూలమాల సమర్పించిన.సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలో నే అతి పెద్ద సింగరాయకొండ జాతర లో శ్రీ ప్రతాప లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకృతి రమణీయమైన సుందరమైన రాష్ట్ర ప్రభుత్వం జీవ వైవిధ్య కేంద్రంగా, పర్యటక క్షేత్రం గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాంతంలో ఔషధాలు ఉన్నాయి. ఈ జీవరాసులు జీవ జంతువులు పక్షులు పశు సంపద సంరక్షించేందుకు వీటిని కాపాడడానికి జీవవైవిధ్య కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. భక్తులు కొండపై ఎక్కేందుకు మెట్లను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ నిధులు కేటాయించి స్థానిక కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ గారు,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ప్రత్యేక దృష్టి పెట్టి మెట్లను ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని పేర్కొన్నారు. గత పదిహేను ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా పిడిశెట్టి రాజుని సి ఐ ఎస్. ఐ, సర్పంచ్ లు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ గ్రామ సర్పంచ్ బండారు లక్ష్మి, బాలరాజు ఉపసర్పంచ్ మార్గం తిరుపతి గ్రామ కార్యదర్శి కార్యకర్తలు ప్రముఖ సామాజిక కార్యకర్తలు డాక్టర్ వేల్పుల శంకర్, వార్డు సభ్యులు బండారు సాయి పిట్టల శ్రీకాంత్ తోట దేవేందర్ మచ్చ రాములు గాజుల శ్రీనివాస్ మరియు భక్తజనం పాల్గొన్నారు.

# చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలి



చర్చ:- హుస్నాబాద్:శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ కళాశాల సందర్శనశాతవాహన విశ్వవిద్యాలయం నూతనంగా నియమితులైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ హుస్నాబాద్?లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్?ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు మరియు బోధనా, బోధనేతర సిబ్బందితో మాట్లాడారు
విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు అలాగే అధ్యాపకులు, సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు. రిజిస్ట్రార్ పర్యటనతో విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహం పొందారని కళాశాల వర్గాలు తెలిపారు.

# 13 కౌన్సిలర్ గా పోటీ చేయనున్న మాదినేని నాగరాణి



చర్చ:వైరా :వైరా పట్టణానికి చెందిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ మరియు సూర్యోదయ సామాజిక సేవా సంఘం సభ్యురాలు అయిన మాదినేని నాగరాణి 13వ వార్డు జనరల్ మహిళ కావడంతో ఆమె అవార్డు నుంచి పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. సామాజిక స్పృహ కలిగిన నాగరాణి వైరా మున్సిపాలిటీ పరిధిలో హెల్త్ క్యాంపులు ట్రస్టు ద్వారా అన్నదాన కార్యక్రమాలు కోవిడ్ సమయంలో ఎంతోమందిని ఆమె ఆదుకున్నారు ఇదే స్ఫూర్తితో ఆమె సేవ కార్యక్రమాలకు ముందున్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ.2023 ఎన్నికల్లో మదన్ లాల్ గెలుపుకు భర్త లక్ష్మణరావు తో కలిసి ఎంతో కృషి చేశారు. 13 వార్డు ప్రజలతో ఆమెకు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ నేపథ్యంలో 13వ వార్డులో బి ఆరచవతీతీచస్ పార్టీ టిక్కటిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి



చర్చ:- హుస్నాబాద్:గవర్నర్ కు ఉత్తరాల ద్వారా పోస్ట్ చేస్తున్న హుస్నాబాద్ ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు హుస్నాబాద్ ఆర్టీసీ కార్మికులు పలు డిమాండ్లతో కూడిన ఉత్తరాలను సోమవారం పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ అధికారంలో వచ్చిన వెంటనే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పటివరకు దానిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. కార్మికులకు ఇవాల్సిన రెండు పీఆర్సీలు ఇంకా పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి అపాయింట్మెంట్ డే ను ప్రకటించి ప్రభుత్వంలో విలినం చేసే విధంగా గవర్నర్ చోరువా చూపాలని వేడుకున్నారు.ప్రధానమైన డిమాండ్లుఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చెయ్యాలి, రెండు పిఆర్సీలు , కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, చిన్న చిన్న వాటికి సస్పెన్షన్ ఎత్తివేయాలి.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బి.మహేందర్, వి.రామ్మోహన్ రెడ్డి, ఏం పరమేశ్వర్, =.సుధాకర్, ఖ.ా చారి.కృష్ణ, విజయ్, కార్మికులు పి.యస్ .రెడ్డి, బాబా, మోహన్, పిఎస్కే స్వామి, రాజీ రెడ్డి, కె ఎల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సమావేశం






చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు హైదరాబాద్ గాంధీ భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి తెలంగాణ అన్ని జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు హాజరు అయ్యారు. ఈ సమావేశానికి హాజరైన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి సునీతారావుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణాలో మహిళా సాధికారత పై సునితారావు మాట్లాడుతూ ప్రతి మహిళా కాంగ్రెస్ నాయకురాలు మహిళా సాధికారత కోసం కృషి చేయాలని కోరారు. వీ+చీ=జు+ూ 40:60 నిష్పత్తిలో ఉపాది హామీ కలిపిస్తామని మోడీ ప్రభుత్వం సంకల్పించడంతో గ్రామాలలోని పేద మహిళలకు అన్యాయం జరగకుండా మహిళా కాంగ్రెస్ నాయకురాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేసేటట్లుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామాలలోని పేద మహిళలకు 200 సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 30 జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరియు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి కరీంనగర్ జిల్లాలో మహిళా సాధికారత సాధించడానికి మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు అంశాలపై నాయకులకు, కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. పార్టీ బలోపేతంపై కృషి చేస్తున్నామని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం





చర్చ:- హుస్నాబాద్:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పూల్ నాయక్ తండ గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి బర్మావత్ మనోహర్ (27) తన సొంత బైకు అదుపుతప్పి కరెంటు పోల్ కు ఢీకొని మృతి. మనోహర్ ఇంజనీరింగ్ పూర్తి చేసి అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసి గత మూడు నెలల క్రితం సొంత గ్రామానికి తిరిగి వచ్చాడు. అనంతరం హైదరాబాదులో సొంతగా సాఫ్ట్వేర్ కంపెనీ నడిపిస్తున్నాడని వారి బంధువులు తెలిపారు. సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో సొంత ఇంటికి వచ్చాడని,మనోహర్ తన ద్విచక్ర వాహనంపై హుస్నాబాద్ నుండి కరీంనగర్ వెళ్లే మార్గమధ్యంలో సబ్ స్టేషన్ అవతల అదుపుతప్పి కరెంటు పోలుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. హుటా హుటిన 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం కి కొల్లి ఫౌండేషన్ పుస్తకాల వితరణ మరువలేనిది



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు శాఖ గ్రంథాలయం ఇల్లందుకు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రైటింగ్ పాడ్స్ వితరణగా ఇచ్చారు విద్యార్థిని విద్యార్థులు ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంపిటీటివ్ పరీక్షకు సంబంధించిన పుస్తకాలు కూడా వారు కోరి ఉన్నారు, వారి కోరిక మేరకు చైర్మన్ పసుపులేటి వీరబాబు కొల్లి ఫౌండేషన్ వారికి తెలియజేశారు. వారి కోరికను కాదనకుండా సహృదయంతో స్పందించిన కల్పన చౌదరి 15వేల విలువచేసే పోటీ పరీక్షకు సంబంధించిన పుస్తకాలను సోమవారం సాయంత్రం జిల్లా గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల కి అందజేశారు. కల్పన మాట్లాడుతూ జీవితాంతం సేవా దృక్పథంతో నా జీవితాన్ని ఎంచుకున్నానని నా సాయశక్తుల పరిధిలో ఉన్నంతవరకు పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయం అందిస్తానని, ఈ సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని గ్రంథాలయాలకు మంచి పేరు తేవాలని కోరారు. గ్రంథ పాలకురాలు మృదుల మాట్లాడుతూ అన్ని దానముల కన్నా విద్యా దానం చాలా గొప్పదని ఎన్నో విధాలుగా కొన్ని ఫౌండేషన్ వారు సహాయ సహకారాలను అందిస్తూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నందుకు వారికి గ్రంథాలయం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంటికో మహిళ,ఊరికో బండితో కదిలి రావాలి

- హైదరాబాద్ లో జనవరి 25-28 వరకు 14వ జాతీయ మహాసభలు
- జనవరి 25న ఎన్టీఆర్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ
- ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయండి
- ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకులు మచ్చా మణి





చర్చ: వైరా :ఐద్వా జాతీయ మహాసభ సందర్భంగా జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభకు ఇంటికో మహిళా ఊరికో బండితో కదిలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, డివిజన్ నాయకురాలు మచ్చా మణి కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ ఐద్వా వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య నగర్ లో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జెండాను ఐద్వా సీనియర్ నాయకురాలు పెద్దమళ్ళ పద్మ తిలకం ఎగురవేశారు. ఐద్వా జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో గుడిమెట్ల రజిత, మచ్చా మణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మొదటిసారి జనవరి 25 నుంచి 28 వరకు ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. మహిళల హక్కులు, విద్య, భద్రత, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తదితర మహిళల అనేక సమస్యలపై ఐద్వా సమరశీల పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని, మహిళలు, యువతులపై వేధింపులు, హత్యలు, లైంగిక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా జాతీయ మహాసభకు జాతీయ నాయకులు బృందాకారత్, అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం దావలె, జాతీయ నాయకులు ఎస్.పుణ్యవతి, సుధా సుందర రామన్ హాజరవుతారని, మహిళలు భారీగా హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ నాయకులు తోట కృష్ణవేణి, బాణాల వెంకట్రావమ్మ, భూక్యా విజయ, చావా కళావతి, మాదినేని రజిని, తాటి కృష్ణకుమారి, తోట పద్మావతి, దేవబత్తిని లక్ష్మితులసి, లైన్స్ క్లబ్ సభ్యురాలు మాదినేని సునిత, కోటేరు మాధవి, ఎనమద్ది సక్కుబాయి, మాయా సింగ్, గుండ్ల కళ్యాణి, నక్క పద్మజ, మాదినేని పద్మ, కుదురుపాక నాగమణి, ఇమ్మడి శైలజ, పొనుగుమాటి అఖిల, మౌనిక, రోజా, భావన, సాహితి, నాళ్ల మాధవి, రత్నకుమారి, విజయ, కుమారి, మహేశ్వరి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ ను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి

- వైరా రిజర్వాయర్ ను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి



చర్చ:వైరా :ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా రిజర్వాయర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా రిజర్వాయర్ ప్రాంతంలోని మిషన్ భగీరథ బోడెపుడి సుజల స్రవంతి మంచినీటి పథకాలను పరిశీలించారు ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబులు కట్టించినవైరా రిజర్వాయర్ రైతులకు కల్పతరువు లాంటిదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంరిజర్వాయర్కు కృష్ణ గోదావరి జలాలను అనుసంధానం చేయటం వలన సాగునీరు త్రాగు నీరు అందించటంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రైతులకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందని అన్నారు


రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణ గోదావరి జలాలు సాగు నీటి వినియోగంలో వాటాల వద్ద ఘర్షణలు లేకుండా వృధాగా పోతున్న నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ల ప్రాజెక్టులు నిర్మాణాలు చేపట్టి రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కోరారు

నీరు ఉన్నచోటనే సంస్కృతి సంపద ఉంటుందనీ అన్నారు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి కృష్ణ జలాలను వినియోగించుకునేందుకు కృషి చేయాలని కోరారు

ఆయన వెంట టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్ పలువురు నాయకులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- ఈ నెల 26వ తేదీన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు. గ్రౌండ్ లో పారిశుధ్య పనులను సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చే ప్రజలకు, విద్యార్థులకు త్రాగునీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, జాతీయ భావం పెంపొందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు ఉన్నారు.

# మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రణాళికలు

- పీఎం సూర్య ఘర్ పథకం కింద సమగ్ర సోలరైజేషన్ పై సమీక్ష
- రూ.1 కోటి 22 లక్షలతో ప్రాజెక్ట్ అమలు ప్రతిపాదన



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- మోడల్ సోలార్ విలేజ్ గా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. భారత ప్రభుత్వ నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేస్తున్న "ప్రధానమంత్రి సూర్య ఘర్: ఉచిత విద్యుత్ యోజన ( పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన) కింద జిల్లాలో ఇప్పటికే సోలార్ విద్యుత్ ఎక్కువ వినియోగిస్తున్న గ్రామాన్ని మోడల్ సోలా ర్ విలేజ్గా అభివృద్ధి చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రెడ్కో, డీఆర్డీఓ, డీపీఓ సెస్ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామస్థాయిలో సంపూర్ణ సోలరైజేషన్, స్వచ్ఛ శక్తి వినియోగం, శక్తి స్వయంసమృద్ధిని ప్రదర్శించడమే ఈ మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా, జిల్లాస్థాయి కమిటీ ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం అమలుకు ఎంపిక చేస్తుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు అమలుకు తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ను నియమించారని వివరించారు. ఎంపిక చేసిన గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి కార్యాలయాలకు విద్యుత్ ఖర్చుల భారం తగ్గించేందుకు సోలార్ పవర్ ఉపయోగపడుతుందని తెలిపారు. వీటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.122.38 లక్షలు కాగా, ఇందులో రూ.100 లక్షలను కేంద్ర ఆర్థిక సహాయంగా నుంచి కోరుతున్నారని, మిగితా రూ.22.38 లక్షలను గ్రామ పంచాయతీ వాటాగా సమకూర్చనున్నారని రెడ్కో అధికారులు వివరించారు. సమావేశం లో డీఆర్డీఓ గీత, రెడ్కో అధికారి లక్ష్మీకాంతరావు, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి , ఎల్డీఎం మల్లికార్జునరావు, డీపీఓ కార్యాలయ ఏవో నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం


- వడ్డీలేని రుణాలు మహిళా సాధికారతకు బాటలు
- పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకాలు అమలు జరగాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెం క్లబ్లో అట్టహాసంగా రుణాల పంపిణీ కార్యక్రమం
- రూ. 2.88 కోట్ల మెగా చెక్కును అందించిన ఎమ్మెల్యే కూనంనేని
- 60 డివిజన్ల పరిధిలోని 864 గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందజేత



చర్చ,కొత్తగూడెం:మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే సమాజం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తుందని, పేద కుటుంబాలు ఆర్థికాభివృద్ధివైపు అడుగులు వేస్తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్?లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చెందిన డ్వాక్రా సంఘాల మహిళలకు ఆయన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 864 పట్టణ స్వయం సహాయక సంఘాలకు సంబంధించి రూ. 2,88, 35,377ల విలువైన మెగా చెక్కును ఆయన మహిళా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ..మహిళలు పొదుపుతో పాటు చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని, ఇంటి అవసరాలకు, సొంత అవసరాలకు మంజూరైన రుణాన్ని వినియోగించ్చోద్దని సూచించారు. పూర్తిస్థాయిలో రుణాలు పంపిణి చేసి మహిళలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 60 డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున హాజరైన మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో డి మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిఎమచవతీతీచస్ రాజేష్, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ మేనేజర్లు రవీందర్, ఎల్ వి సత్యనారాయణ, టిఎలచవతీతీచఫ్ బాధ్యులు ఎంఎ సబీరాబేగం, భారతి, ప్రవల్లిక, స్వరూప, మాజీ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, నాయకులు వాసిరెడ్డి మురళి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల రమేష్, గణేష్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో బిఆర్ఎస్ కు భారీ షాక్

- వెలిచాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు
- రోజురోజుకు బలపడుతున్న కాంగ్రెస్
- మేయర్ పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు
- కార్పొరేషన్ ను కైవసం చేసుకుంటాం
- కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** మున్సిపల్ ఎన్నికల వేళ కరీంనగర్ బీఆరచవతీతీచస్ కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి ఇద్దరు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో 56 డివిజన్ మాజీ కార్పొరేటర్లు గూడూరి శారద-మురళి, 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి రజనీ-రవీందర్ వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదా-మురళి, పెద్దపెల్లి రజిని-రవీందర్ లకు అభినందనలు తెలిపారు. అనంతరం రాజేందర్రావు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధిస్తుందని తెలిపారు. మేయర్ పీఠాన్ని దక్కించుకొని కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పరిస్థితి రోజురోజుకు దిగజా రిపోతుందని, ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికలకు ముందే నామా రూపాలు లేకుండా పోవడం ఖాయమన్నారు. బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆదరి స్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు భారీగా సాగుతున్నాయని రాజ ందర్ రావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజ యం ఖాయమని, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తు న్నారన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని ప్రజలంతా భావిస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు. మాజీ కార్పొరేటర్లు గూడూరు శారద మురళి, పెద్దపల్లి రజినీ రవీందర్ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రాజేందర్రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాయకులు పోరండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, గాలిపల్లి కుమారు తదితరులు పాల్గొన్నారు.

## 39వ డివిజన్ సీటు నాకు కేటాయించాలి

- కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఎస్.కె గౌస్ పాషా



**చర్చ, కొత్తగూడెం:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ సీటును కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు ఎస్.కె గౌస్ పాషాకు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కు ఆయన అధికారికంగా దరఖాస్తు అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో గత 10 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తూ, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అంకితభావంతో పనిచేసిన అనుభవం తనకు ఉందని ఎస్.కె గౌస్ పాషా ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, కొత్వాల శ్రీనివాస రావు, కార్పొరేషన్ ఇంచార్జ్ బ్రహ్మయ్యతదితరులు తన అనుభవాన్ని, పార్టీకి చేసిన సేవలను పరిగణనలోకి తీసుకొని 39వ డివిజన్ సీటును తనకు కేటాయించాలని ఆయన కోరారు. పార్టీ బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో తనకు అవకాశం ఇస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తానని ఎస్.కె గౌస్ పాషా స్పష్టం చేశారు.

## వేమన పద్యాలు విలువలు పెంపొందిస్తాయి...

- వేమన పద్యం జీవిత సత్యం.
- వేమన పద్యం వినని తెలుగు వారు లేరు.
- సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావు.
- విశ్వశాంతి లో వేమన జయంతి వేడుకలు.
- వేమన పద్య ధారణ విజేతలకు బహుమతులు



**చర్చ, సత్తుపల్లి:** వేమన పద్యాలు నైతిక, మానవీయ విలువలు పెంపొందిస్తాయి. మాతృభాష పట్ల మమకారం, జ్ఞపక శక్తిని పెంచుతాయి. యోగి వేమన తన పద్యాల ద్వారా తెలుగు ప్రజల జీవితాలను, సమాజంలోని మంచి చెడులను సామాన్య మానవులకు సైతం సులభంగా అర్థమయ్యేలా సరళ మైన భాషలో వివరించారని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అన్నారు. వేమన ఫౌండేషన్ (అనంతపురం) వారి సౌజన్యంతో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో సోమవారం వేమన జయంతి వేడుకలు నిర్వహించారు. వేమన పద్య ధారణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంఈఓ రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బ్రిటిష్ అధికారి సీపీ బ్రౌన్, వేమన పద్యాల్లోని గొప్పతనాన్ని గుర్తించి వాటిని ఇంగ్లీష్ లోకి అనువదించి, ప్రపంచ సాహితీ చరిత్రలో వేమనకు స్థానం కల్పించారని కొనియాడారు. అక్షరాయుధంతో సామాజిక విప్లవం. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సహజ కవి వేమన ప్రతి వ్యక్తి నోటిపై సహజంగా పలికే సాహిత్యం రాశారు. 'విశ్వదాభిరామ వినుర వేమ' అనే తెలుగు మాట వినని వారు లేరని అన్నారు. ఈ క్రమం లోనే ఆయన సామాన్యుడి భాషలో పద్యాలు అల్లడం ప్రారంభించారు. ఆయన పద్యాలలో కేవలం నీతి మాత్రమే కాక, సమాజంలోని మూఢనమ్మకాలు, కుల వివక్ష, మత మౌఢ్యంపై తీవ్రమైన విమర్శలు ఉంటేవి. సమాజంలోని కుళ్ళును కడిగేయడానికి ఆయన తన పద్యాన్ని ఆయుధంగా వాడారని అన్నారు. ఐక్యరాజ్యసమితి వేమనను ప్రపంచ కవుల జాబితాలో చేర్చింది. వేమన బోధించిన సత్యాలు ఏ ఒక్క మతానికో, దేశానికో పరిమితం కావు. ఆయన జయంతిని నిర్వహించడం ఆ మహనీయుడికి మనం ఇచ్చే కనీస గౌరవం అన్నారు. కార్యక్రమంలో యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు,



వేమన పద్యం ఒక వేదంలా మార్గోగతనాతే ఉంటుంది. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా దేశాటన చేశారు. విద్యార్థులు పాల్గొన్నారు.


## రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పోస్ట్ ఆవిష్కరణ...

పి డి ఎస్ యు...



**చర్చ, సత్తుపల్లి:** ఈ నెల 23,24,25 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగు పిడిఎస్ యూ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు కల్లూరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శశి, పాషా లు మాట్లాడుతూ.... ఐదు శతాబ్దాలుగా తెలుగు నాట విద్యార్థి సమరశీ లోద్యమానికి సాంకేతంగా నిలిచింది ఎందరికో చైతన్యపు బాటను విజ్ఞాన సమస్యలపై పోరాడే జీవితాన్ని అందించిన సంస్థ పిడిఎస్యుఅని హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీల సమస్యల దాకా హై స్కూల్ అంతాల నుండి వృత్తి విద్య కళాశాల దాకా ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించింది అవినీతిని నెరవేసింది ప్రభుత్వాలను నిగ్గదీసింది. ప్రశ్నించింది విద్య రంగాన్ని శాస్త్రీయ విజ్ఞాన వెలుగులు అందించాలని విద్యార్థుల సమాజంలో అనుసంధానంగా జీవించాలని లక్ష్యంతోటి పిడిఎస్ యు పనిచేస్తుందని వారు అన్నారు. రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే తరాన్ని వెలుగు పుంజాలను మేధో వికాసాన్ని అందించే ఒక ప్రయోగశాల లాంటి తరగతి గదిని నేటి పాలకులు విజ్ఞాన బందగారంలో మతోన్మాద విషయాన్ని కొలనుమాదా కొల్లుకు ఇరుకు మనస్తత్వాన్ని కొరుకు కసాయి తనని వినియోగదారి సంస్కృతిని నూరు పోయడానికి కొత్త కొత్త ప్రణాళికలు రచిస్తున్నారని వారు అన్నారు. నూతన విద్య విధానం పేరుతో చరిత్రనే వెనకకు తిప్పే ప్రాణాంతకాలను చెప్పిస్తున్నారు పెట్టుబడి పనిముట్లుగా తయారు చేయటానికి పూనుకుంటున్నారు చరిత్రను వక్రీకరిస్తూ విషయాన్ని ప్రజల మధ్య విభజన ఒక పథకం ప్రకారం నోరు పోసే ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు. ఈ నేపథ్యంలోనే విద్యార్థి సామాజిక రంగాలలో భాగస్వామి రేపటి రోజులు తన చేతుల వీక్షించాలని అందుకే నేటి సమాజం వ్యవస్థ రోగగ్రస్తంగా నేరమయ్య అవినీతి అక్రమాల అసమాన తలను నిరుద్యోగ సమాజంగా మారుతున్నదని అలానే మతోన్మాదపాస్ మన మెదడులోకి సమాజ పునాదుల్లోకి చొచ్చుకు వస్తున్నదని మన ముందు తరాలు సర్వమత సహనాన్ని సహజీవనాన్ని హేతుబద్ధ విలువలని సైన్స్ విజ్ఞానాన్ని అనుసరించిందని బాల్య వ్యవహారాల నుండి మూఢనమ్మకాల నుంచి అజ్ఞానపు జీవితాలనుంచి చైతన్య శీల ప్రజాస్వామ్య హక్కుల సమాజం వైపు ప్రయాణిస్తూ వచ్చిందని కానీ మళ్ళీ నేడు అధికారం కోసం అధికారాన్ని కాకూడ శక్తులు పెట్టబడుదారులో సామారాజ్యవాదులు ఈడిగం చేయటానికి ప్రతికార శక్తులను పునరుద్ధరణ వాదాన్ని తీసుకు వస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. అందులో భాగంగానే తన ఉద్యమాలను కర్తవ్యాలను నెమరు వేసుకొని మరిన్ని సమాజ విద్యారంగా భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకునేందుకు ఈ మహాసభలు జరుపుకుంటున్నామని ఈ మహాసభలకు విద్యార్థులు ఒక విద్యారంగ మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. కార్యక్రమంలోమానస, నాగలక్ష్మి, మాధురి, అనూష, రూన్నీ, శిరీష, తదితరులు పాల్గొన్నారు

## 14వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిగా ఎండీ పాషా భాయ్ బయోడేటా దరఖాస్తు




**చర్చ, కొత్తగూడెం:** ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాట యోధుడిగా, అధికారం లో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచిన నాయకుడు ఎండీ. పాషా భాయ్. కరోనా వంటి కష్టకాలంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్కు చెందిన ఎస్సీబీ నగర్, సీఆర్పీ క్యాంపు, విట్టల్ నగర్ ప్రాంతాల్లోని పేద ప్రజలకు తన వంతుగా అండగా నిలిచి సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. ఈ నేపథ్యంలో 14వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ తరఫున కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేయాలనే ఉద్దేశంతో డీసీసీ కార్యాలయంలో బయోడేటా దరఖాస్తును సమర్పించారు. ఈ దరఖాస్తును కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవిప్రసన్న కి అధికారికంగా అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ముద్దుబిడ్డగా పేరుగాంచిన ఎండీ పాషా భాయ్ ప్రజలతో ఉన్న అనుబంధం, సేవా దృక్పథం పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలలో విశేష ఆదరణ పొందుతున్నాయి. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇవ్వాలని పార్టీ కార్యకర్తలు, డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

## రైతు కమిషన్ చైర్మెన్ శ్రీ ఎం.కోదండరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**చర్చ, ఇల్లందు:** హైదరాబాద్ అదర్శ నగర్ బూర్గుల రామక్రిష్ణ రావు భవన్ నందు తెలంగాణ రాష్ట్రం రైతు కమిషన్ చైర్మెన్ ఎం.కోదండరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య. నియోజకవర్గం లో ఉన్న రైతులు పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం మార్కెటింగ్ పర్యవేక్షణ ఇంజనీర్(అఫీషియేటింగ్) రంగు లక్ష్మణ్ గౌడ్ ని కలిసి రైతుల సౌకర్యార్థం ఇల్లందు మార్కెట్ పరిధిలో చెపట్టబోయే నూతన నిర్మాణాలకు త్వరితగతిన పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు. ఇల్లందు మార్కెట్ పరిధిలో మంజూరైన నూతన నిర్మాణాలకు టెండర్ పిలిచి, పనులు మొదలు పెట్టించాలని కోరారు. అధికారులు తక్షణమే స్పందించడంతో మార్కెట్ పరిధిలో నూతన నిర్మాణాలకు మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం లో వారి వెంట రైతు కమిషన్ డైరెక్టర్లు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, సహపాల్ రాములు నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, పోలారం గ్రామ ఉప సర్పంచ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధారవత్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లోకో పైలట్ల సమస్యలు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్

- సౌత్ సెంట్రల్ రైల్వే మద్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన






**చర్చ, బెల్లంపల్లి:** దక్షిణ మధ్య రైల్వే లో పనిచేస్తున్న లోకో పైలట్ల సమస్యలు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ శంకర్రావు, సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్రావు లు ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని లోకో క్రూలాబీ ఎదుట లోకో పైలట్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బెల్లంపల్లి బ్రాంచి చైర్మన్ ఎస్ నాగరాజు, సెక్రెటరీ జీ సాంబశివుడు లు మాట్లాడుతూ. లోకో పైలట్లకు కేంద్ర ప్రభుత్వం 120 కిలోమీటర్లకు అలవెన్స్ చెల్లించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు, ఈ నిరసన కార్యక్రమాలు ఈనెల 25వ తేదీ వరకు కొనసాగుతాయని లోకో పైలట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ షోకేస్ మీనా, నాయకులు నీరజ్ అగర్వాల్, మీనా, వివేక్ ల తో పాటు పెద్ద సంఖ్యలో పైలెట్లు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి చేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి...




**చర్చ, సత్తుపల్లి:** కల్లూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల మహిళలకు కల్లూరు మున్సిపల్ ఆఫీస్ లో కల్లూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం " ఇందిరా మహిళా శక్తి " చీరలను మహిళలకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సత్తుపల్లి ఈద్గాహ్ ప్రహరీ గోడ,యన్టీఆర్ నగర్ మసీదుకు షెడ్డు పనులకు శంఖుస్థాపన..

- పనులు ప్రారంభించనున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి.
- నెరవేరనున్న ముస్లింల సుదీర్ఘ పెండింగ్ సమస్యలు..



చర్చ, సత్తుపల్లి:50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు నేడు అనగా తేదీ:20-01-2026 మంగళవారం ఉదయం 10.00 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనస భ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి చేతుల మీదుగా సత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్ ఈద్గాహ్ చుట్టూ నూతనంగా ప్రహరీ గోడ నిర్మాణం మరియు యన్టీఆర్ కాలనీ మసీదు దగ్గర షెడ్ నిర్మాణం పనులకుశ ంకుస్థాం నజరగనుంది.ఎంతోకాలం నుండి ఎదురు చూస్తున్న సమస్యలు దాదాపు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న జవహర్ నగర్ ఈద్గాహ్ ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్వయంగా పరిశీలించి సత్తుపల్లి పట్టణంలోని ముస్లిం పెద్దల తో చర్చించి ప్రహరీ గోడ నిర్మాణం కోసం అర్జీని స్వీకరించి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి చొరవతో ఈ రోజు ప్రారంభించడానికి వస్తున్నారు అని మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో జామే మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ కార్య దర్శి మహ్మద్ కమల్ పాషా తెలిపారు.కావున సత్తుపల్లి మరియు పరిసర ప్రాంతాల ముస్లిం సోద రులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాము అన్నారు.

## చెరువులు, రిజర్వాయర్ల అభివృద్ధికి చర్యలు అటవీ శాఖతో కలిసి కార్యాచరణ

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- జిల్లాలో గుర్తించిన చెరువులు, రిజర్వాయర్ల (వెట్?ల్యాండ్స్) సంరక్షణ, అభివృద్ధికి చర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సందర్భంగా అటవీ, నీటి పారుదల, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చెరువులు, రిజర్వాయర్ల (వెట్?ల్యాండ్స్)సహజంగా నీరు నిల్వ ఉండే తడిసిన భూములు ప్రకృతి సమతుల్యతకు కీలకమని, ఇవి భూగర్భ జలాల పెరుగుదలకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పలు వెట్?ల్యాండ్స్?ను గుర్తించి మ్యాపింగ్ చేసి, వాటి అభివృద్ధి కోసం అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎంపిక అయిన జలవనరులను అభివృద్ధి, మరమ్మత్తు పనులను చేస్తారన్నారు. దీంతో పక్షులు, జంతువులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పర్యాటక రంగం అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈలు సంతు ప్రకాశ్, ప్రశాంత్, డీఈలు, ఏఈలు, ఎఫచవతీతీచరచవతీతీచ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## అండర్-10 అథ్లెటిక్స్‌లో చిన్మఇ చేత్రికకు రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం



చర్చ బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణంలోని యువ సంఘటన్ హై స్కూల్?కు చెందిన మూడో తరగతి విద్యార్థిని చిన్మఇ చేత్రిక రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటింది. సోమవారం ఆదిలాబాద్ లో నిర్వహించిన అథ్లెటిక్ 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో, అండర్--10 విభాగం లో అథ్లెటిక్స్ 60 మీటర్ల పరుగుపందెంలో ఆమె రాష్ట్ర స్థాయిలో మూడో స్థానాన్ని సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది.ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీ పడిన చిన్మఇ చేత్రిక, అద్భుతమైన వేగం మరియు పట్టుదలతో మూడో స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. చిన్న వయసులోనే ఈ స్థాయి విజయం సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థినికి యువ సంఘటన్ హై స్కూల్ యాజమాన్యం, శారీరక విద్య ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. చిన్మఇ చేత్రిక సాధించిన ఈ విజయం బెల్లంపల్లి పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.

## జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎజు పరీక్షలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ఎ+ ఎజు--2026 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ పరీక్షా కేంద్రంలో ఈరోజు నిర్వహించిన పరీక్షకు మొత్తం 17 మంది అభ్యర్థులకు పరీక్ష కేటాయి ంచగా, అందులో 12 మంది హాజరయ్యారు, 05 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా స్మూత్?గా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, భద్రతా చర్యలు పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణను కచ్చితంగా పాటిస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.2026 పరీక్షలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

## రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి

- ఎస్పీ రోహిత్ రాజు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి
- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో సోమవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు,సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని, ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలిజిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల ఫైళ్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు.న్యాయాధికారులతో సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడి తమ డబ్బును కోల్పోకుండా,నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రౌడీ షీటర్లు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి రవాణా,మట్కా,పేకాట,కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గంజాయి హాట్ స్పాట్స్ నందు నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ాాతీతీఅజవ-ాాశ్రీఅజవ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఫోక్సో కేసుల్లోని నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పి చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ మరియు సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## వారసత్వ భూమి కోసం పరదేశీల పోరాటం

- పట్టా ఉన్నా... భూమి తమదంటున్న అటవీ అధికారులు
- ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితంలేదని వాపోతున్న వైనం





చర్చ,ఇల్లందు:వారసత్వంగా వచ్చిన భూమికి హక్కు కల్పించాల్సిందిపోయి... అటవీశాఖ భూమి అని పేర్కొంటూ అటవీ శాఖాధికారులు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని వాపోతున్నారు పరదేశీలు. ఇల్లందు మండలం తిలక్‌నగర్‌కు చెందిన పరదేశీ అయిన రంజిత్ కుమార్‌తాత గయ ప్రసాద్‌కు అదే మండలంలోని రొంపేడు రెవెన్యూ గ్రామ పరిధిలో సుమారు 10 ఎకరాల వ్యవసాయ భూమి కలదు. తాతల కాలం నాటి నుండి వారు ఆ భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆ భూమికి సంబంధించి భూ భారతి పోర్టల్?లో కూడా గయ ప్రసాద్‌పేరు చూపిస్తోంది. ప్రభుత్వ రికార్డులలోనూ అతని పేరు నమోదు కాబడి ఉంది. అయితే ఇటీవల అటవీ శాఖాధికారులు సంబంధిత భూమి తమ శాఖకు చెందినది అంటూ స్వాధీనపర్చుకునే ప్రయత్నం చేశారని రంజిత్ కుమార్ ఆరోపిస్తున్నారు. తమ కుటుంబం ఆ యొక్క భూమిలోనే సాగు చేసుకుంటూ, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నామని, కాని అటవీ శాఖాధికారులు తమ శాఖ పరిధిలోని భూమి అని చెప్తున్నారని వాపోతున్నారు. ప్రభుత్వ రికార్డుల్లోనూ తమ తాత పేరు నమోదు కాబడి ఉందని, గతంలోనూ వారసత్వం కింద ఆ భూమి మా పేరుకు మార్చాలని విజ్ఞప్తులు చేశామని అంటు న్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదని, అటవీ అధికారులు తమ భూమిలో సాగు చేయనివ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే అటవీ, రెవెన్యూ శాఖల అధికారులకు విన్నవించినట్లు చెప్పారు. సోమవారం జిల్లా కలెక్టర్?కు సైతం మెమోరాండం అందించామని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి వారసత్వంగా వచ్చిన భూమిని మాకు తిరిగి ఇప్పించాలని కోరుచున్నారు.

## ఆయిల్ పామ్ సాగు సందర్శనకు జిల్లా రైతులు

- జెండా ఊపి బస్సును ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్




చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- రాజన్న సిరిసిల్ల రైతులు ఆయిల్ ఫాం సాగు, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శనకు పలు మండలాల నుంచి సోమవారం తరలి వెళ్లే బస్ యాత్రను జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ఒక ప్రణాళిక ప్రకారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుకు వెళు న్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశాలు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో నిర్వహించారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులకు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలు వ్యక్తిగతంగా కేటాయించారు. ఒక్కో పీఏసీఎస్ పరిధిలో దాని సీఈవో 100 ఎకరాలు సాగులోకి తీసుకురావాలని, మండల వ్యవసాయ అధికారికి 20 ఎకరాలు, సహాయ వ్యవసాయ అధికారికి 50 ఎకరాలు, ఉద్యానవన శాఖ అధికారులకు 200 ఎకరాల చొప్పున సాగు విస్తీర్ణం లక్ష్యమని నిర్ణయించారు. బోయినపల్లి మండల కేంద్రంలో ఆయిల్ పామ్ సాగుతో లాభాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఏ ఏ పంట వేస్తే ఎంత దిగుబడి, లాభాలు పూర్తిగా వివరించారు.ఈ సందర్భంగా రైతులకు ఆయిల్ పామ్ సాగు, ఫ్యాక్టరీ సందర్శనకు తరలిస్తామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయం సముదాయం నుంచి సోమవారం సాయంత్రం జిల్లాలోని బోయినపల్లి, ఇల్లంతకుంట ఇతర మండలాల నుంచి దాదాపు 50 మంది రైతులను కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేటకు తరలి వెళ్లారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు విధానం, లాభాలు ఇతర అన్ని అంశాలు తెలుసుకోవాలని, వాటిని తాము సాగు చేయనున్న చోట అవలంబించాలి సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఉద్యానవన శాఖ అధికారులు గోవర్ధన్, లోకేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి కంచర్ల వీణ కుమారి ఆర్థిక సహాయం

- మతిస్థిమితం కోల్పోయి ఇబ్బంది
- దిక్కు తోచని స్థితిలో కుటుంబం
- సహాయం కోసం ఎదురుచూపు



చర్చ:వైరా : వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నా మెరిపో ప్రకాష్ కుమార్,సంధ్యారాణి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వీరిలో పెద్ద కుమార్తె లుధియా రాణి గత కొన్ని నెలలు క్రితం మతిస్థిమితం కోల్పోయింది. కూతురుకి చికిత్స చేయడం కోసం వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వైరా మాజీ జెడ్పిటిసి కంచర్ల వీణ కుమారి కూతురు వైద్య ఖర్చుల నిమిత్తం 5000రూపాయలను తన వంతు ఆర్థిక సహాయంగా తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాష్ కుమార్ సంధ్యారాణి దంపతులు నిరుపేద కుటుంబంకు చెందిన వారని తెలిపారు. రోజు కూలీ పనికి వెళ్తే తప్ప వారికీ ఇల్లు గడవదని అలాంటి పరిస్థితుల్లో కూతురి ఆరోగ్య పరిస్థితి ఇలా జరగటం చాలా బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం లూదియాకు సరైన చికిత్స అందించి వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆమె కోరారు.

అలాగే ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం అందించి వారికీ సహాయపడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

తమ కూతురు వైద్య ఖర్చుల నిమిత్తం విషయం తెలుసుకొని మొదటగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన కంచర్ల వీణ కుమారికు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి తమ కూతురును ఆదుకోవాలని లూదియ తల్లి దండ్రులు వేడుకున్నారు.

# ప్రజా సంక్షేమానికి పథకాల అమలు

- మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి
- ప్రజా సంక్షేమానికి పథకాల అమలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడ లో **392** ఎస్ హెచ్ జీలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్










**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు మూడో విడత కింద మొత్తం 1295 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.4 కోట్ల 64 లక్షల 68 వేల 771 రూపాయల చెక్కులు అందించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 903 ఎస్ హెచ్ జీలకు రూ. 3 కోట్ల 18 లక్షల 49 వేల 135, వేములవాడ మున్సిపల్ పరిధిలో 392 ఎస్ హెచ్ జీలకు రూ. కోటి 46 లక్షల 19 వేల 636 రూపాయలు చెక్కులు అందించామని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో (2023- 2024 డిసెంబర్ నుంచి మార్చి) సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఎస్ హెచ్ జీ)లు 964లకు రూ.57 లక్షలు, రెండో విడతలో (2024 - 2025) 1236 ఎస్ హెచ్ జీ లకు రూ. 4కోట్ల 6 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. మొత్తం మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేలా వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతుందన్నారు. 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి ఇప్పుడు చేపడుతున్నామన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదల వుతున్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్త య్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనులు మంజూరు చేయిం చామని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళు న్నామని తెలిపారు. వేములవాడ పట్టణంలో ముస్లింలు ఎన్నాళు గానో ఎదురుచ ూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూ పాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని వెల్లడి ంచారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవ కుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నా యన్నారు. వేము లవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరిం చారు. మహిళల ఆర్థిక ప్రగతితో దేశ, రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వా మ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, స్కూల్ పిల్లల యూనిఫాం లు కుట్టి ంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు. సిరిసిల్లలో త్వరలో యూడీఐడీ బ్లాక్ అందుబాటులోకి రానున్నదని, ఎంఏయూడీ నిధులతో సిరిసిల్ల పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు రాజు, స్వరూపారెడ్డి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 30,000 ఆదా: ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ పై అదిరిపోయే డిస్కౌంట్




ప్రస్తుతం భారతీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని ప్రముఖ ఇటాలియన్ బ్రాండ్ వెలోసిఫెరో(వ్యూఫీ) తన స్టైలిష్ మోడల్ 'టెన్నిస్' ధరపై అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. గతంలో ఉన్న ధరపై ఏకంగా రూ. 30,000 తగ్గించి ఇప్పుడు కేవలం రూ.99,999(ఎక్స్-షోరూమ్) ధరకే అందుబాటులోకి తెచ్చింది. సాధారణంగా పండుగ సీజన్లలో మాత్రమే ఉండే ఇలాంటి భారీ ఆఫర్లను, సామాన్యులకు తమ బ్రాండ్‌ను మరింత దగ్గర చేయాలనే ఉద్దేశంతో కంపెనీ ప్రకటించింది. ఈ తగ్గింపుతో ఎలక్ట్రిక్ స్కూటర్ కొనాలనుకునే పేద, మధ్యతరగతి ప్రజలకు ఇది ఓ సువరా ణవకాశంగా మారింది.మేక్ ఇన్ ఇండియా - ఇటా లియన్ డిజైన్:వెలోసిఫెరో ఇటాలియన్ బ్రాండ్ అయినప్పటికీ.. భారత ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' పిలుపులో భాగంగా మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో తన సొంత ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. వాహనాలను స్థానికంగానే ఉత్పత్తి చేయడం వల్ల తయారీ ఖర్చు తగ్గడం, తద్వారా ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు ధర తగ్గింపు రూపంలో అందించడం విశేషం. అప్రిలియా తర్వాత భారతదేశంలో నేరుగా వాహనాలను తయారు చేస్తున్న రెండో ఇటాలియన్ కంపెనీగా వ్యూఫీ గుర్తింపు పొందింది. ఖూఔ వెలోస్ మోటార్స్ భాగస్వామ్యంతో ఈ బ్రాండ్ తన కార్యక లాపాలను వేగవంతం చేస్తోంది. అద్భుతమైన రేంజ్, బ్యాటరీ సామర్థ్యం: పర్ఫా ర్మెన్స్ విషయంలో వ్యూఫీ ఏమాత్రం తగ్గదు. ఇందులో 2.6 ఎౌష్ట్ర కెపాసిటీ కలిగిన రిమూ వబుల్ ాఔభ్రీ బ్యాటరీ ప్యాక్‌ను అమర్చారు. ఈ బ్యాటరీని స్కూటర్ నుంచి వేరు చేసి మీ ఇల్లు లేదా ఆఫీసులో కూడా సులభంగా ఛార్జ్ చేసుకోవచ్చు. ఒక్కసారి పూర్తి ఛార్జ్ చేస్తే ఈ స్కూటర్ 150 కిలోమీటర్ల దూరం ప్రయాణ ిస్తుందని కంపెనీ వెల్లడించింది. కేవలం 3 గంటల్లోనే బ్యాటరీ పూర్తిగా ఛార్జ్ అవ్వడం ఈ వాహనానికి ఉన్న అతిపెద్ద ప్లస్ పాయింట్. ఇది నిత్యం ఎక్కువ దూరం ప్రయాణించే వారికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటు ంది.శక్తివంతమైన మోటార్, వేగం:ఈ స్కూటర్‌లో 1500ఔ హబ్ మోటార్?ను ఉపయోగించారు. ఇది గరిష్టంగా 157 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది, దీనివల్ల గతుకులు ఉన్న రోడ్లపై, ఎత్తుపల్లాల మార్గాల్లో కూడా స్కూటర్ సునాయాసంగా దూసుకుపోతుంది. గంటకు 65 కిలోమీటర్ల గరిష్ట వేగంతో వెళ్లే ఈ స్కూటర్, నగర ప్రయాణాలకు, ట్రాఫిక్?లో తిరగడానికి అత్యంత అనువైనది. ఇందులో ఎకో కంఫర్ట్ అనే మూడు రైడింగ్ మోడ్లు ఉండ టంతో, వినియోగదారులు తమ అవసరానికి తగ్గట్టుగా వేగాన్ని మార్చుకోవచ్చు. తేలికపాటి బాడీ - మెరుగైన బ్రేకింగ్:వ్యూఫీ టెన్నిస్ స్కూటర్ బరువు కేవలం 88 కిలోగ్రా ములు మాత్రమే. హై-టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్?తో తయారు చేయడం వల్ల దీనికి ఈ తేలికపాటి గుణం వచ్చింది. సాధారణ పెట్రోల్ స్కూటర్ల కంటే ఇది చాలా తక్కువ బరువు ఉండటం వల్ల మహిళలు, కాలేజీ విద్యార్థులు ట్రాఫిక్‌లో దీనిని హ్యాండిల్ చేయడం చాలా సులభం. భద్రత కోసం ముందు, వెనుక చక్రాలకు డిస్క్ బ్రేక్‌లు ఇవ్వగా, 12 అంగుళాల అలాయ్ వీల్స్ రోడ్డుపై మంచి గ్రిప్‌ని అందిస్తాయి. అలాగే ముందు వైపు టెలిస్కోపిక్ హైడ్రాలిక్ ఫోర్కులు, వెనుక వైపు మోనోషాక్ సస్పెన్షన్ ఉండటంతో ప్రయాణం చాలా సాఫీగా ఉంటుంది.

సాంకేతికపరంగా ఈ స్కూటర్ లో 5-అంగుళాల ఎఖీ డిస్ప్లే ఉంది, ఇది వేగం, బ్యాటరీ శాతం, ఇతర

సమాచారాన్ని స్పష్టంగా చూపిస్తుంది. వాహనం మొత్తం ఎలచవతీతీచడీ (ాజుఞ) లైటింగ్ సిస్టమ్‌తో వస్తుంది. ప్రస్తుతం

ఈ బ్రాండ్ తన డీలర్ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తోంది.

# కరీంనగర్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..

- మోడల్ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి..
- కాంగ్రెస్ తోనే అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం..
- పెండింగ్ బిల్లులు ఇప్పించేందుకు కృషి చేస్తా.
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు
- కట్టరాంపూర్ లో వాటర్ పైప్ లైన్ పనుల ప్రారంభం..





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్రంలోని అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అ న్నారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని 10 వ డివిజన్ లో కట్టరాపూర్ నుంచి కోతిరాంపూర్ వరకు కోటి రూపాయలతో చేపట్టనున్న హెచ్ డిపి ఈ వాటర్ పైపులైన్ పనులను వెలిచాల రాజేంద్రావు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేంద్రావు మాట్లాడుతూ కరీంనగర్లో రోడ్లు డ్రైనేజీలు ఇతర మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గత బిఆరచవతీతీచస్ పాలకులు స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నగర సమస్యలను గాలికి వదిలేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కట్ట రాంపూర్ నుంచి కోతి రాంపూర్ వరకు సరైన రోడ్డు పైప్ లైన్ లేక ప్రజలు నానాయాతన పడ్డారని పేర్కొన్నారు. ఈ విషయంపై తాను, మంత్రి పొన్నం ప్రభాకర్ వేరువేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు. నగరంలో పెండింగ్ అభివృద్ధి పనులకు సంబంధించి 30 కోట్లు మంజూరు చేయించామని ఇంకా 50 కోట్లు పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరలో మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. మాజీ కార్పొరేటర్ కోడూరు రవీందర్ గౌడ్ విజ్ఞప్తి మేరకు కోతి రాంపూర్ లో పెండింగ్లో ఉన్న పైపులైన్ పనులను తన సొంత ఖర్చులతో చేయిస్తానని రాజేందర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పైప్ లైన్ పనులు, రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలంతా గెలిపించి బహుమతిగా అందించాలని కోరారు. ప్రజలంతా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బ్రహ్మాండమైన విజయం అందిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రేమతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తారని రాజేంద్రావు పేర్కొన్నారు. పైపులైన్ పనులు ప్రారంభానికి విచ్చేసిన రాజేంద్రావును కాంగ్రెస్ నాయకులు, మహిళలు, స్థానిక డివిజన్ ప్రజలు శాలువాలతో సత్కరించారు.


## మొబైల్ మెషినరీ డ్యూటీలపై ప్రభుత్వ కసరత్తు



భారత్‌లో మొబైల్ ఫోన్ తయారీ రంగం వేగంగా విస్తరిస్తున్న వేళ, రాబోయే బడ్జెట్? 2026 ఈ రంగానికి కీలక మలుపుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొబైల్ ఫోన్ తయారీకి ఉపయోగించే యంత్రాలు, వాటి భాగాలపై ఉన్న దిగుమతి సుంకాల నిర్మాణంలో మార్పులు చేయాలన్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం గంభీరంగా పరిశీలిస్తున్నట్టు పరిశ్రమ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ నిర్ణయం మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు మరింత బలం చేకూర్చే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఇటీవల చైనా హైఎండ్ మెషినరీ, అత్యంత ఖచ్చితమైన యంత్రాలు, రేర్ ఎర్త్‌కు సంబంధించిన కీలక పరికరాల ఎగుమతులపై ఆంక్షలు విధించింది. దీని ప్రభావం భారత ఎలక్ట్రానిక్స్ ముఖ్యంగా మొబైల్ తయారీ పరిశ్రమపై నేరుగా పడింది. ఇప్పటివరకు చైనా నుంచి యంత్రాలను దిగుమతి చేసుకుంటూ పనిచేసిన భారత కంపెనీలకు సరఫరా గొలుసులో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గంగా భారతీయ తయారీదారులు యంత్రాలను దేశంలోనే తయారు చేసే దిశగా అడుగులు వేయడం ప్రారంభించారు. అయితే ఇక్కడ మరో సమస్య ఎదురైంది. మొబైల్ ఫోన్ తయారీకి ఉపయోగించే పూర్తి యంత్రాల దిగుమతిపై ప్రస్తుతం ఎలాంటి సుంకం లేదు. కానీ అదే యంత్రాలను భారత్‌లో తయారు చేయాలంటే అవసరమైన భాగాలు, సబ్ సిస్టమ్స్, విడిభాగాలపై 5 శాతం నుంచి 25 శాతం వరకు దిగుమతి సుంకం విధించబడుతోంది.తయారీ ఖరీదైన వ్యవహారంగా..దీంతో లోకల్‌గా యంత్రాల తయారీ ఖరీదైన వ్యవహారంగా మారిందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు యంత్రాన్ని నేరుగా దిగుమతి చేసుకుంటే తక్కువ ఖర్చుతో లభిస్తోంది. మరోవైపు దేశంలో తయారు చేయాలంటే సుంకాల భారంతో వ్యయం పెరుగుతోంది. ఈ నిర్మాణాత్మక లోపం వల్ల దేశీయ తయారీదారులు అంతర్జాతీయ పోటీలో వెనుకబడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పొలంలో పుట్టిన స్టార్ట్ అప్ స్ట్రాబెర్రీతో యువ రైతుల కలల పంట


వ్యవసాయం అంటే నష్టం అనే మాటను తప్పుగా నిరూపిస్తూ, ఒడిశాలో ఇద్దరు యువ రైతులు ఎర్రగా మెరిసే స్ట్రాబెర్రీలతో లక్షల్లో ఆదాయం సాధిస్తున్నారు. ఉద్యోగాల కోసం నగరాల వెంట తిరగకుండా, గ్రామంలోనే ఆధునిక సాగు వైపు అడుగులు వేసిన చరణ్ లెంక, సాధవ్ రౌలా ఈ రోజు యువ రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.బ్రహ్మపురం సమీపంలోని సజన్‌పుర్ పంచాయతీకి చెందిన ఈ ఇద్దరు మిత్రులు నాలుగేళ్ల క్రితం చిన్న ప్రయోగంగా స్ట్రాబెర్రీ సాగును మొదలుపెట్టారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి తెప్పించిన కేవలం 25 మొక్కలను ప్లాస్టిక్ సంచుల్లో నాటగా, మూడు నెలల్లోనే 18 కిలోలకుపైగా దిగుబడి రావడంతో ఆశ్చర్యపోయారు. ఈ విజయం వారిని వెనక్కి తగ్గనీయలేదు. క్రమంగా సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ, ప్రస్తుతం మహారాష్ట్రలోని మహాబలేశ్వర్ నుంచి నాణ్యమైన విత్తనాలు తెప్పించి ఒక ఎకరం భూమిలో సాగు చేస్తున్నారు.బిందుసేద్యం (డ్రిప్ ఇరిగేషన్) ద్వారా పూర్తిగా ఆర్గానిక్ పద్ధతిలో స్ట్రాబెర్రీలు పండిస్తున్నారు. రసాయన ఎరువులు లేకుండా సహజ ఎరువులు వాడటం వల్ల పండ్లకు మంచి రుచి, నాణ్యత పెరిగింది. దీంతో దుకాణాలు, హోటళ్లు, జ్యూస్ సెంటర్ల నుంచి ముందస్తు అడ్వాన్స్ ఆర్డర్లు వస్తున్నాయని చరణ్ లెంక తెలిపారు. ఈ సాగు ద్వారా ప్రస్తుతం ఐదుగురు స్థానికులకు ఉపాధి కూడా కల్పించారు.ప్రభుత్వ సబ్సిడీలు ఉన్నాయాస్ట్రాబెర్రీ వంటి హార్టికల్చర్ పంటలు సాగు చేయాలనుకునే యువ రైతులకు ప్రభుత్వం నుంచి గట్టి ప్రోత్సాహమే లభిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యాన పంటల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పలు సబ్సిడీ పథకాలను అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ పథకం ద్వారా స్ట్రాబెర్రీ వంటి అధిక విలువైన పంటలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు 50 నుంచి 70 శాతం వరకు సబ్సిడీ, నర్సరీల అభివృద్ధి, నాణ్యమైన మొక్కల కొనుగోలుపై రాయితీలు కల్పిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో యువ రైతులను ప్రత్యేకంగా ప్రోత్సహించేందుకు అదనపు పథకాలు కూడా అమల్లో ఉన్నాయి. ఈ సబ్సిడీల కోసం రైతులు తమ స్థానిక హార్టికల్చర్ శాఖ, వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.అనుకూలమైన వాతావరణం..స్ట్రాబెర్రీ సాగుకు అనువైన వాతావరణం కొంచం చల్లగా ఉండే ప్రాంతాలు.. లేదా మధ్యస్థ ఉష్ణోగ్రతలు. సాధారణంగా 15 నుంచి



25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలు ఈ పంటకు అత్యంత అనుకూలంగా ఉంటాయి. నేల విషయానికి వస్తే, నీరు నిల్వ ఉండని ఇసుక మిశ్రమ సారవంతమైన భూమి అవసరం. ఈ నేలల్లో సాగు చేస్తే మొక్కలు ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడులు ఇస్తాయి.మొక్కలు ఎక్కడ దొరుకుతాయిసాగుకు ఉపయోగించే మొక్కలు అత్యంత కీలకం. మహారాష్ట్రలోని మహాబలేశ్వర్, హిమాచల్ ప్రదేశ్ ప్రాంతాల నుంచి తీసుకువచ్చే నాణ్యమైన రన్నర్లను ఉపయోగిస్తే దిగుబడులు మెరుగ్గా వస్తాయని రైతులు చెబుతున్నారు. సాగులో భాగంగా రైజ్డ్ బెడ్స్‌ను ఏర్పాటు చేసి, వాటిపై ప్లాస్టిక్ మల్చింగ్‌తో మొక్కలను నాటడం వల్ల తేమ నిల్వ ఉండటంతో పాటు కలుపు మొక్కలు తగ్గుతాయి.

60 రోజుల నుంచి పంట చేతికి..నీటి యాజమాన్యంలో డ్రిప్ ఇరిగేషన్ తప్పనిసరిగా ఉండాలి. తక్కువ నీటితో ఎక్కువ ఫలితం అందించే ఈ పద్ధతి ద్వారా మొక్కలకు అవసరమైనంత నీరు, పోషకాలు అందుతాయి. సాధారణంగా నాటిన 60 నుంచి 90 రోజుల్లోనే స్ట్రాబెర్రీ పంట చేతికి వస్తుంది. సరైన నిర్వహణ ఉంటే ఎకరాకు సగటున 8 నుంచి 12 టన్నుల వరకు దిగుబడి సాధించే అవకాశముంది.సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న హైవాల్యూ పంటల వైపు అడుగులు వేస్తే వ్యవసాయం కూడా ఒక స్టార్ట్ అప్‌లా మారు తుందని చరణ్ లెంక, సాధవ్ రౌలా లాంటి యువ రైతుల విజయం స్పష్టం చేస్తోంది. సరైన అవగాహన, ప్రభుత్వ సహకారం, ఆధునిక సాగు పద్ధతులు కలిస్తే గ్రామాల్లోనే వారు నిరూపిస్తున్నారు.

# ఆత్మలకు ఓట్లు.. సచ్చినోళ్లకు ఓటు హక్కు కల్పించిన పుణ్యాత్ములు అని బాల్క సుమన్ సెటైర్లు



**చెన్నూరు :** చెన్నూరు బల్దియాలో అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. తొలి జాబితాలోని పొరపాట్లను సరిచేసి ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న ఎన్నికల సంఘం ఆదేశాలను తుంగల తొక్కి తప్పుల తడకలతో ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. ఇందులో ఒక్కో ఓటరు పేరు రెండు నుంచి మూడు వార్డుల్లో ఉండగా.. గతేడాది మృతి చెందిన మృతుల సంఖ్య సైతం జాబితాలో ఉన్నాయి.చెన్నూర్ మున్సిపాలిటీలో మొత్తం 19,903 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 400లకు పైగా మృతులకు ఓట్లు ఉన్నాయి. వార్డుకు 900 నుంచి వెయ్యి మంది ఓటర్లు ఉండగా.. 25 నుంచి 30 వరకు మృతులకు ఓట్లు ఉండటం గమనార్హం. వార్డుల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించిన రాజకీయ పార్టీల నాయకులు అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ద్వారానే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తుండగా.. ఏడాదిలో ఎంతమంది మృతిచెందారనే జాబితా అధికారుల ఉంటుందని.. దాని ప్రకారం మృతుల ఓట్లను తొలగించడం లేదని మండిపడుతున్నారు. ఆత్మల పేర్లను ఓటర్ జాబితాలో పొందపరచడంపై విమర్శలు గుప్పిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై బీఆర్?ఎస్ నేత బాల్క సుమన్ కూడా విమర్శలు గుప్పించారు. చెన్నూరు అధికారులు గొప్ప మనసు చాటుకున్నారని.. సచ్చినోళ్లకు ఓటు హక్కు కల్పించిన పుణ్యాత్ములు అని సెటైర్లు వేశారు. అవసరమైతే ఆత్మలకు టికెట్ ఇవ్వాలని ఈ మహాత్ములు కోరుతారేమో అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ పాలనలో ఇవన్నీ కామనే అని సామాన్యులు అంటున్నారని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ పోటీపై ఎంపీ అప్పలనాయుడు సమాధానమిదే




**హైదరాబాద్/అమరావతి, జనవరి 19:** ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిస్తామని విజయనగరం ఎంపీ అప్పలనాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వార్డ్ మెంబర్ నుంచి కార్పొరేషన్ వరకు కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు 16 నెలల్లో చేసి చూపించారని అన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్లు అని ఎంపీ అన్నారు. తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని చెప్పారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పోటీచేసే అంశంపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని అప్పలనాయుడు వెల్లడించారు. బీఆరచవతీతీచస్, వైసీపీ కుమ్మక్కై సీఎం చంద్రబాబు మీద ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నదీ జలాలపై బురద రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. జగన్ కోర్టుకు హాజరైతే బీఆరచవతీతీచస్ వాళ్లు ఫ్లెక్సీలు పెట్టి స్వాగతం చెబుతున్నారని.. కేటీఆర్ ఖమ్మం వెళ్తే వైసీపీ నేతలు ఫ్లెక్సీలు పెడతారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, బీఆరచవతీతీచస్.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని ఎంపీ అన్నారు.మాజీ సీఎం జగన్ బెంగళూరులో కూర్చుని కుట్రలు చేస్తున్నారని విజయనగరం ఎంపీ ఆరోపించారు. బీఆరచవతీతీచస్ నాయకులు కూడా బెంగళూరు ప్యాలెస్ నుంచే కుట్రలో భాగమవుతున్నారని విమర్శించారు. జగన్ ఐదేళ్లు సీఎంగా ఉండి రాయలసీమకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. జగన్, బీఆర్?ఎస్ నాయకులు సొంత వ్యాపారం కోసం కాకుండా అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారైనా ప్రజల సమస్యలపై చర్చించారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీల నాయకులు టీడీపీపై అసూయపడుతున్నారని అప్పలనాయుడు అన్నారు.

# జన్వాడ భూముల కేసులో ఈడీ కోర్టు కీలక ఆదేశాలు




**హైదరాబాద్, జనవరి19 :** భారతదేశ ఆర్థిక చరిత్రలోనే అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో ఒకటిగా పేరుగాంచిన సత్యం కంప్యూటర్స్ స్కామ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్కామ్‌కు సంబంధించిన జన్వాడ భూములవ్యవహారంపై ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యం లోనే హైదరాబాద్ నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

ఏంటీ జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములు, ముఖ్యంగా జన్వాడ ప్రాంతంలోని ల్యాండ్స్, సత్యం స్కామ్?లో భాగంగా అక్రమంగా కొనుగోలు చేశారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. సత్యం కంప్యూటర్స్ ద్వారా దారి మళ్లించిన నిధులను వినియోగించి ఈ భూములు కొనుగోలు చేశారని ఈడీ దర్యాప్తులో తేలింది. సీబీఐ గతంలో చేసిన విచారణలో కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, హైదరాబాద్ చుట్టుపక్కల వందల ఎకరాల భూముల వివరాలు పూర్తిగా బయటపడలేదని ఈడీ అధికారులు తెలిపారు. జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈ భూముల కొనుగోలు పెద్ద సంచలనం సృష్టించింది.ఈడీ కోర్టులో అభినవ్ పిటిషన్ ఈ కేసులో తాజాగా.. అభినవ్ అనే వ్యక్తి కీలకంగా మారాడు. జన్వాడ భూముల వ్యవహారంపై తనకు తెలిసిన విషయాలను కోర్టు ముందు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ అభినవ్ ఈడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. తాను ఈ స్కామ్?లో జరిగిన అసలు విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, సాక్షిగా వాంగ్మూలం ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో ఈ కేసును మరింత సమగ్రంగా తీసుకెళ్లే అవకాశము ఒదని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.అభినవ్ వాంగ్మూలం కీలకం.అభినవ్ వాంగ్మూలం కొత్త ఆధారాలను బయటపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు తెలియని బినామీ లావాదేవీల వివరాలు, రాజకీయ, వ్యాపార సంబంధాల వంటి కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. కోర్టు ఆయనను సాక్షిగా అనుమతిస్తే, కేసు దిశ పూర్తిగా మారే అవకాశం ఉంది.

# కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ సంచలన ప్రకటన


**ఖమ్మం జిల్లా :**తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి తీపికబురు అందించారు. అర్హులైన ప్రతీఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఒకవేళ అర్హత ఉన్నా రేషన్ కార్డు అందకపోతే కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్రంలోని ప్రజలందరికీ సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. అర్హత ఉండి లబ్ది పొందకుండా ఎవరూ ఉండకూడదని తెలిపారు.ఖమ్మం జిల్లా మద్దులపల్లిలో బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులపై కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో పేదలెవ్వరూ ఇబ్బంది పడకూడదని, ఏ ఒక్కరూ ఆహార భద్రతకు దూరం కాకూడదని అన్నారు. రేషన్ కార్డుకు అర్హత ఉండి ఇప్పటివరకు పొందనివారు తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లా మద్దులపల్లిలో బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులపై కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో పేదలెవ్వరూ ఇబ్బంది పడకూడదని, ఏ ఒక్కరూ ఆహార భద్రతకు దూరం కాకూడదని అన్నారు. రేషన్ కార్డుకు అర్హత ఉండి ఇప్పటివరకు పొందనివారు తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# స్కూళ్ల గేట్లకు తాళాలు విద్యార్థుల అగచాట్లు



**భువనగిరి/నాగర్ కర్నూల్, జనవరి 19:** ప్రభుత్వ అధికారుల అలసత్వం.. రాజకీయ పార్టీల నిర్లక్ష్యం.. స్థానిక నేతల కమీషన్ల కక్కుర్తి.. ఇలా వీటిలో ఏదో ఒకటి బలంగా పని చేస్తోంది. వాటి కారణంగా విద్యార్థులు, వారికి విద్య నేర్పిన ఉపాధ్యాయులు తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. తాజాగా.. తెలంగాణలోని రెండు జిల్లాల్లో దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బీఆరచవతీతీచస్ ప్రభుత్వ హయాంలో మాజీ సర్పంచ్ కీసరి రాంరెడ్డి అదనపు భవన నిర్మాణం చేపట్టారు. ఆ నిధులకు సంబంధించిన నగదు నేటికీ ఆయన చేతికి అందలేదు. నిధుల కోసం ఆయన పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాలకు చెప్పులరిగేలా తిరిగారు. కానీ వారి నుంచి కనీస స్పందన లేకుండా పోయింది.దీంతో ఆగ్రహించిన రాంరెడ్డి.. సోమవారం ఆ పాఠశాల గేటుకు తాళం వేశారు. సంక్రాంతి సెలవులు ముగించుకుని పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఆ గేటుకు తాళం ప్రత్యక్షమైంది. దీంతో పాఠశాల గేటు ముందు వారంతా గంటల తరబడి నిలబడి ఉన్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం వారితో కలిసి అక్కడే నిల్చోవాల్సి వచ్చింది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని.. ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.మరోవైపు.. నాగర్ కర్నూల్ జిల్లా కోడెర్ ప్రభుత్వ పాఠశాలకు కాంట్రాక్టర్లు తాళం వేశారు. మన ఊరు – మన బడి నిర్మాణ భవనానికి సంబంధించిన బిల్లులు రాలేదంటూ పాఠశాల గేటుకు వారు తాళం వేశారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు గంటల పాటు గేటు బయటే నిరీక్షించారు. ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఎంఈఓ భాస్కర్ శర్మ జోక్యం చేసుకుని.. పాఠశాల కాంట్రాక్టర్లతో మాట్లాడారు. ఆ తర్వాత పాఠశాల గేటుకు వేసిన తాళాన్ని తొలగించారు. అనంతరం.. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులూ పాఠశాలల్లోని తరగతి గదులకు వెళ్లారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన నగదు వెంటనే చెల్లించాలని.. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు సూచిస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌చార్జ్‌లను ప్రకటించిన కాంగ్రెస్




తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడానికి సమయం ఆసన్నమైంది. మేడారం వేదికగా జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయంతో పాలనా యంత్రాంగం ఒక్కసారిగా పరుగులు తీస్తోంది. మరో మూడు రోజుల్లోనే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సంకేతాలు వెలువడటంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.మున్సిపల్ సమరానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కీలక భేటీలో ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిశ్చయించింది. కేవలం ఎన్నికల నిర్వహణే కాకుండా, జిల్లాల పునర్విభజన వంటి కీలక పాలనాప రమైన మార్పులకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవ్వడం వల్ల.. ఈ దఫా ఎన్నికలు మరింత పోటీతో కూడి ఉండే అవకాశం ఉంది. పట్టణ ఓటర్లను ఆకర్షించడం ద్వారా తమ బలాన్ని నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.అయితే దీనిలో భాగంగానే.. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పార్టీకి పట్టు చిక్కేలా ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. సీనియర్ మంత్రులకు ఆయా నియోజ కవర్గాల ఇన్–ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. వీరు అభ్యర్థుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఏకం చేయడం వరకు అన్ని బాధ్యతలను పర్యవేక్షిస్తారు. యమించిన వారిలో ముఖ్యంగా.. నిజామాబాద్‌కు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మల్కాజ్?గిరికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్లకు శ్రీధర్‌బాబు, ఆదిలాబాద్?కు సుదర్శన్ రెడ్డి, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వరరావు, వరంగల్?కు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంకు కొండా సురేఖ మంత్రులు ఉన్నా రు. ఈ నియామకాల ద్వారా స్థానిక నాయకత్వంలో ఉన్న అసంతృప్తిని తొలగించి. ఐక్యంగా ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది.అభ్యర్థుల వేటలో ఆశావహులు..నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుండటంతో.. టికెట్ల కోసం ఆశావహులు మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు. ముఖ్యంగా అధికార పార్టీలో పోటీ అధికంగా ఉంది. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్తలు, ఇప్పుడు అధికారంలో ఉండటంతో మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలని ఆరాటపడుతున్నారు. అటు ప్రతిపక్షాలు కూడా పట్టణ ప్రాంతాల్లో తమ పట్టు కోల్పోకుండా గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఎన్నికల్లో ప్రధాన అజెండాగా మారనున్నాయి. మరోవైపు.. పెండింగ్?లో ఉన్న సమస్యలను పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కొత్త పథకాలకు అవకాశం ఉండదు కాబట్టి.. సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలను పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# కవితతో ప్రశాంత్ కిషోర్ వరుస భేటీలు



హైదరాబాద్, జనవరి 19: వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్?తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం.సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్?లో కవిత, పీకేలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్?తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే.ఎంపీగా గెలిచి.ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపూరి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు.బీఆరచవతీతీచస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు.

# మేడారం జాతరలో పిల్లలు తప్పిపోరు జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్



**మేడారం:** సాధారణంగా ఏదైనా రద్దీ ప్రదేశాల్లో లేదా జాతరల్లో చిన్న పిల్లలు తప్పిపోయారనే వార్తలు మనం చూస్తూనే ఉంటాం. అందుకే ఈసారి మేడారం జాతరలో పోలీసులు కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత సాయంతో అనేక అంశాలను వినియోగించి భద్రతా చర్యలు చేపడుతున్నారు. పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేందుకు జియోట్యాగ్?లను, నిఘా కోసం డ్రోన్లను, తొక్కిసలాట ముప్పును నివారించేందుకు జూమ్? కెమెరాలను వాడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలీసు అధికారులు వివరించారు. జాతర భద్రత ఏర్పాట్లపై ఆదివారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, డీజీపీ శివధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.450కి పైగా సీసీటీవీ కెమెరాలు : ఈ నెల 28 నుంచి 31 వరకు భారీగా తరలివచ్చే భక్తులకు రక్షణపరంగా ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని రేవంత్ రెడ్డి పోలీసులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, అక్కడ 450కి పైగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల వ్యవస్థను పరిశీలించారు. ఈ కెమెరాలు హైదరాబాద్‌లోని 'తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమై నిరంతరం నిఘా ఉంచుతాయని ములుగు ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ విజయ్‌కుమార్, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జాతర కోసం 13 వేల మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరిస్తున్నారు. మేడారం 2.0లో భాగంగా ప్రవేశపెట్టిన అత్యాధునిక 'టీజీ–క్వెస్ట్' అనే ఏఐ ఆధారిత డ్రోన్ వ్యవస్థ 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన దట్టమైన అటవీ ప్రాంతం, రహదారులు, జంపన్నవాగు ప్రాంతాల్లో భద్రత ు పర్యవేక్షిస్తుంది.తొక్కిసలాట ముప్పును నివారించేందుకు డ్రోన్లతోపాటు హీలియం బెలూన్లకు అమర్చిన పాన్–టిల్ట్–జూమ్ (పీటీజెడ్) కెమెరాలను వాడుతున్నాం.శాంతిభద్రతల పరిరక్షణ కోసం 12 ప్రత్యేక క్రైమ్ బృందాలు నియమించాం. పార్కింగ్ తదితర ప్రాంతాల్లో బైక్ పెట్రోలింగ్ యూనిట్లను ప్రవేశపెట్టాం. ముఖ గుర్తింపు సాంకేతికతను ఉపయోగించి పాత నేరస్థులను గుర్తిస్తాం. అనుమానాస్పద వస్తువులను పసిగట్టి రియల్ –టైమ్ హెచ్చరికలు పంపిస్తాం.2,000 ఎకరాల విస్తీర్ణంలో 37 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశాం. భక్తులకు మార్గనిర్దేశం చేయడానికి 50కి పైగా అనౌన్స్?మెంట్? పాయింట్లను ఏర్పాటు చేశాం.పిల్లలు, వృద్ధులకు జియోట్యాగింగ్ : జాతరలో క్రితంసారి 30 వేల మంది వరకు తప్పిపోయిన నేపథ్యంలో ఈసారి వొడాఫోన్–ఐడియాతో కలిసి 'జియో ట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్?' వ్యవస్థను సిద్ధం చేశారు. భక్తులు గద్దెలకు చేరుకునే పస్రా, తాడ్వాయి మార్గాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో పిల్లలు, వృద్ధుల వివరాలను నమోదు చేసుకొని జియోట్యాగ్?లు వేస్తారు. వివరా లను తెలుగు, ఆంగ్లం, తమిళం, హిందీ భాషల్లో నమోదుకు అవకాశం కల్పిస్తున్నారు. ట్యాగ్?ను ధరించినవారు తప్పిపోతే క్యూఆర్ కోడ్ ఆధారంగా కనిపెడతారు. ఇలాంటి ప్రయోగం శబరిమలలో విజయవంతం కావడంతో మేడారంలోనూ అమలు చేస్తున్నారు.

# ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు- ఒకట్రెండు రోజుల్లో నోటిఫికేషన్




: రాష్ట్రంలో పురపోరుకు సర్వం సిద్ధమైంది. 7 నగర పాలక సంస్థలు, 116 పురపాలికల ఎన్నికల షెడ్యూల్ జారీకి ఈసీ సమాయత్తం అవుతోంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదలకు సిద్ధమైన ఈసీ, ఈ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించే యోచనలో ఉంది. మున్సిపల్? ఎన్నికలకు మార్గదర్శకాలు జారీ చేసింది.రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవగా : రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో మున్సిపల్? పోరుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తమైంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్? విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన దస్త్రం ఇవాళ ఎన్నికల సంఘానికి చేరనుంది. అందుకు అనుగుణంగా ఈసీ సమావేశమై షెడ్యూల్ విడుదల చేస్తుంది. ఇప్పటికే మహబూబ్‌నగర్, కరీంనగర్, మంచి ర్యాల, కొత్తగూడెం, రామగుండం, నల్గొండ, నిజామాబాద్ నగరపాలక సంస్థలతో పాటు 116 పురపాలికల్లో ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్‌బాక్స్‌లు సిద్ధమయ్యాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవగా, వాటిపై గెజిట్లు జారీ అయ్యాయి.ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు! – ఒకట్రెండు రోజుల్లో నోటిఫికేషన్ నోటిఫికేషన్ విడుదలైన 15 రోజుల్లో : రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు ఒకే దఫాలో ఎన్నికలు జరపాలని ఈసీ భావిస్తోంది. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత 15 రోజుల్లో పోలింగ్? జరగనుంది. పోలింగ్ పూర్తైన తర్వాత రెండ్రోజులకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగి ఎన్నికలకు ఆటంకం కలిగితే మరుసటి రోజు రీపోలింగ్? నిర్వహించే అవకాశం ఉంది. ఆ తర్వాత రోజు అధికారులు ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటిస్తారు. ఆ తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్‌జారీ చేయనున్నారు. ఎన్నికైన కార్పొరేటర్లతో మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు కౌన్సిలర్లతో ఛైర్?పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలు జరిపి ఫలితాలను ప్రకటిస్తారు.పోటీ చేసేందుకు ఈ అర్హతలు : మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థుల అర్హతలు, వ్యయ పరిమితి ఇతర అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు విడుదల చేసింది. భారత పౌరులై ఉండి, కనీసం 21 ఏళ్లు నిండి ఉండాలని తెలిపింది. కార్పొరేటర్‌గా పోటీ చేస్తుంటే కార్పొరేషన్ పరిధిలోని ఏదైనా డివిజన్, కౌన్సిలర్‌గా పోటీ చేస్తుంటే ఆ మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా వార్డులో ఓటరై ఉండాలని పేర్కొంది. పోటీ చేసే అభ్యర్థి ఆయా నగర లేదా పురపాలికల్లో కాంట్రాక్టర్‌గా ఉండకూడదు. నగర లేదా పురపాలికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో లాభదాయక పదవులు చేపట్టకూడదని స్పష్టం చేసింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగించి ఉంటే పోటీకి అనర్హులని ఈసీ తెలిపింది. గతంలో పోటీ చేసి ఎన్నికల వ్యయ వివరాలు సమర్పించనందుకు ఈసీ అనర్హులుగా ప్రకటించిన వారు, ఐపీ పెట్టిన వారు పోటీ చేయరాదని పేర్కొంది. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థికి సంబంధిత పార్టీ నుంచి బీఫామ్? ఉండాలని తెలిపింది. నామినేషన్ల ఉప సంహరణ చివరి తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు రిటర్నింగ్ అధికారికి బీఫాం అందించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. పార్టీ అభ్యర్థిని స్థానిక వార్డు లేదా డివిజన్‌లోని ఒక ఓటరు ప్రతిపాదించాల్సి ఉండగా, ఒక అభ్యర్థికి ప్రతిపాదించిన వ్యక్తి మరో అభ్యర్థికి ప్రతిపాదించరాదని తెలిపింది.

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు జారీ

**అమరావతి, జనవరి 19:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 23న వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. ఈ లిక్కర్ స్కామ్‌లో ఆయన కీలక పాత్ర పోషించారని ఈడీ అనుమానిస్తోంది. అలాగే ఈ వ్యవహారంలో హవాలా, మనీ ల్యాండరింగ్ రూపంలో భారీఎత్తున అక్రమాలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంపీకి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డి అరెస్టయ్యారు. అనంతరం ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. మరోవైపు వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సైతం రెండ్రోజుల క్రితం ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 22వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. వైసీపీ పభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్?పై జరిగిన విచారణలో ఇప్పటికే పలు



కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్కామ్ లో కీలక పాత్ర పోషించిన రాజ్ కసిరెడ్డి ఆస్తులను సైతం ప్రభుత్వానికి అటాచ్ చేశారు. అలాగే ఈ కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ స్కామ్‌లో తవ్వే కొద్ది కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అంతేకాకుండా.. ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసులో కీలక పాత్ర పోషించారనే ప్రచారం సాగుతోంది. దాంతో విచారణకు హాజరుకావాలంటూ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఆ ముందు రోజే విచారణకు హాజరు కావాలంటూ విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు ఇచ్చింది. అయితే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# వేమన నీతి సూత్రాలు సమాజానికి అనుసరణీయం

**అమరావతి, జనవరి 19:** ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగి వేమనకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వేమన తన పద్యాల ద్వారా కులమత భేదాలు, మూఢ నమ్మకాలను పారద్రోలిన కృషిని ప్రశంసించారు. 'విశ్వదాభిరామ వినురవేమా' అనే నీతి సూత్రాలు ఈనాటి సమాజానికి మార్గదర్శకమని, ఆయన బోధనలు అనుసరణీయమని చంద్రబాబు కొనియాడారు. చంద్రబాబు ట్వీట్.'ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా ఆయనకు ఘననివాళి అర్పిస్తున్నాను. కులమత భేదాలు, మూఢ నమ్మకాలను పారద్రోలేందుకు యోగి వేమన తన పద్యాల ద్వారా చేసిన కృషి ఈనాటి సమాజానికి ఎంతో



ఉపయుక్తం. విశ్వదాభిరామ వినురవేమా అంటూ ఆయన చెప్పిన నీతి సూత్రాలు అనుసరణీయం. అలాంటి మహనీయుడి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమంటే మనల్ని మనం సన్మార్గంలో నడిపించుకోవడమే' అని ట్వీట్?లో రాసుకొచ్చారు సీఎం.మరోవైపు.. వేమన జయంతి సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మం డలం కటారుపల్లిలోని వేమన సమాధి వద్ద రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. వేలాది మంది విద్యార్థులు ఒకేసారి యోగి వేమన పద్యాలను పఠించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. యోగి వేమన జయంతి కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

# శ్రీపంచమి వేళ విద్యార్థులకు గుడ్ న్యూస్ జస్ట్ చిన్న కండిషన్

**విజయవాడ, జనవరి 19:** పర్వదినాల మాసం. మాఘమాసం. జనవరి 23న మాఘ శుద్ధ పంచమి. ఈ శ్రీ పంచమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు భక్తులకు శ్రీ దుర్గమ్మవారు సరస్వతీ దేవి రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. దీంతో ప్రధాన ఆలయంలో అమ్మవారి మూల స్వరూపానికి ప్రత్యేక అలంకరణతో పాటు, మహామండపం ఆరో అంత స్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇక.. ఆరో అంతస్తులో దాదాపు 500 మంది విద్యార్థులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నారు.అలాగే. యాగశాలలో శ్రీ సరస్వతీ హోమం సహా పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శ్రీ పంచమి రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సరస్వతీ దేవి రూపంలో అమ్మవారిని విద్యార్థులు ఉచిత దర్శనం





చేసుకు నేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం విద్యార్థులకు పెన్ను, శక్తి కంకణం, అమ్మవారి ఫొటోతో పాటు 40 గ్రాముల లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందజేస్తామని దేవస్థానం ఉన్నతాధికారులు వెల్లడించారు.శుక్రవారం వచ్చే ఈ వసంత పంచమి రోజున. స్కూల్ యూనిఫామ్ ధరించి, గుర్తింపు కార్డుతో వచ్చే విద్యార్థులకే ఉచిత దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు వివరించారు. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.శ్రీ పంచమి వేళ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో అమ్మవారు సరస్వతీ రూపంలో దర్శనమివ్వనున్నారు. ఇక బాసర(నిర్మల్ జిల్లా), వర్గల్(సిద్ధిపేట జిల్లా) దేవాలయాలకు సైతం భక్తులు పోటెత్తనున్నారు. మరోవైపు.. నేటి నుంచి అంటే సోమవారం నుంచి శ్యామలా నవరాత్రులు ప్రారంభమయ్యాయి.

# రాజకీయ యాత్ర కాదు దేవుడి మొక్కు మాత్రమే: బండ్ల గణేష్

**హైదరాబాద్, జనవరి 19:** ప్రముఖ తెలుగు సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ 'సంకల్ప యాత్ర' పేరిట తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని తన సినిమా థియేటర్ నుంచి సోమవారం ఉదయం ఈ యాత్ర ప్రారంభమైంది. సుమారు 460 – 500 కిలోమీటర్ల మేర గణేష్ యాత్ర సాగనుంది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఇది రాజకీయ యాత్ర కాదని.. దేవుడి మొక్కు మాత్రమే అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అభిమానంతో నడిచి వెళ్తున్నానని.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశీస్సు లతో ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు.తాను మెగాస్టార్‌ను చూద్దామని సినీ ఇండస్ట్రీకి వచ్చానని.. అలాంటి చిరంజీవి సినిమా తన థియేటర్‌లో ఆడుతుండగా సంకల్ప యాత్ర మొదలు పెట్టినట్లు బండ్ల గణేష్ చెప్పారు. నాడు చంద్రబాబు అరెస్ట్ తనను ఎంతో బాధించిందని తెలిపారు. ఆయనకు బెయిల్ వస్తుందని, కోర్టు విచారణ ఉన్న ప్రతిసారీ సుప్రీంకోర్టులో





ఉండేవాడినని గుర్తుచేశారు. అక్కడ ఉన్నప్పుడే ఆయన ఎలాంటి మచ్చలేకుండా విడుదల కావాలని ఏడుకొండల వాడికి మొక్కుకున్నానన్నారు.అనంతరం.. కేబీఆర్ పార్క్ వద్ద చంద్రబాబు కోసం మాట్లాడినట్లు గణేష్ చెప్పారు. ఐటీ వారందరితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. జైలు నుంచి చంద్రబాబు జూలు విదిల్చిన సింహంలా బయటకు వచ్చారని.. తమలో ఉత్సాహాన్ని నింపారన్నారు. అందుకే నేడు మొక్కు తీర్చుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ యాత్ర తన ఒక్కడి అడుగు కాదని.. ప్రతి తెలుగువాడి అడుగని బండ్ల గణేష్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. గణేష్ యాత్ర విజయవంతం కావాలని నటుడు శివాజీ, టీడీపీ ఎంపీ అప్పలనాయుడు ఆకాంక్షించారు.కాగా. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రస్తుత సీఎం చంద్రబాబు అరెస్ట్ అయినప్పుడు బండ్ల గణేష్ తీవ్రంగా బాధపడిన విషయం తెలిసిందే. తాజాగా చంద్రబాబు ఆ కేసు నుంచి ఆధార రహితంగా తేలి, జైలు నుంచి బయటకు వచ్చి మళ్లీ అధికారంలోకి రావడంతో ఆ మొక్కు తీర్చుకుంటున్నారు. ఇది పూర్తిగా భక్తి భావంతో చేస్తున్న యాత్ర అని, రాజకీయ యాత్ర కాదని బండ్ల గణేష్ స్పష్టం చేశారు.

# అమరావతి రెండో విడత భూసమీకరణలో మారిన ప్లాన్

అమరావతి రాజధాని కోసం ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని రెండో విడతలో సమీకరించనున్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనుంది. అయితే తొలివిడతలో మాదిరిగా కాకుండా ఈసారి రైతులందరికీ ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనున్నట్లు సమాచారం. అమరావతి కేపిటల్ రీజియన్ డెవలప్?మెంట్ అథారిటీ దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. రెండో విడత ల్యాండ్ పూలింగ్?లో భూములు ఇచ్చే రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్డీఏ సింగిల్ లేఅవుట్ అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం.ఈ దిశగా సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనకు ఆమోదం కోసం ప్రభుత్వానికి నివేదించనున్నారు. రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతోంది. తొలి దశలో రైతులకు ప్లాట్లు తిరిగి ఇచ్చేందుకు ప్రతి గ్రామంలో లేఅవుట్లను అభివృద్ధి చేశారు. రైతులు తమ గ్రామాల్లోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని పట్టుబట్టడంతో ప్రభుత్వం.. రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో భూమిని సమీకరించనున్నారు. ఇప్పటికే ప్రక్రియ కూడా మొదలైంది. మరోవైపు అమరావతి కోసం తొలివిడత భూసమీకరణ సమయంలో చేసిన విధంగా కాకుండా.. రెండో విడతలో భూములు ఇచ్చే రైతులకు ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని సీఆర్డీఏ భావిస్తున్నట్లు సమాచారం. ఏడు గ్రామాల రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచనలో సీఆర్డీఏ ఉన్నట్లు తెలిసింది.వారి గ్రామాల్లోనే లేఅవుట్లను అభివృద్ధి చేశారు.అయితే ఈ నిర్ణయంతో లేఅవుట్ల అభివృద్ధి తర్వాత ప్రభుత్వానికి లభించిన భూమి వేర్వేరు ప్రాంతాలలో ఉండిపోయింది. పెద్ద కేటాయింపు



లు చేయడానికి ఒకే చోట పెద్ద మొత్తంలో భూమి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రభుత్వానికి సమస్యలు ఎదురయ్యాయి.మరోవైపు ఎక్కువ లేఅవుట్లు ఉండటం వల్ల ప్రతి లేఅవుట్‌కు ప్రత్యేక మౌలిక సదుపాయాలు అవసరమని, దీనివల్ల ఖర్చులు పెరుగుతాయని అధికారులు అభిప్రాయపడు తున్నారు. మరోవైపు ప్రతి గ్రామం నుంచి ఎక్కువ మంది శ్రామికులు ఉపాధి పనులకు హాజరయ్యేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కూలీల కోసం కొత్తగా మరో సదుపాయం అందుబాటులోకి తెచ్చారు. ఉపాధి హామీ కూలీల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. 18002 001001 నంబరుతో ఉపాధి కూలీలు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. సాధారణంగా ఉపాధి హామీ కూలీలకు(శ్రామికులు) పని ప్రదేశంలో కొన్ని వసతులు కల్పిస్తుం టారు. తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, పనిముట్లు, మౌలిక వసతులను నిబంధనల ప్రకారం కల్పించాల్సి ఉంటు ంది.అయితే కొన్నిచోట్ల క్షేత్రస్థాయిలో ఇది అమలు కావటం లేదు. ఈ నేపథ్యంలో పని ప్రదేశంలో వసతులు కల్పించకపోయినా, చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోయినా కూడా ఈ టోల్ ఫ్రీ నంబర్ ఉపయోగించి ఉపాధి కూలీలు ఫిర్యాదు చేయవచ్చు. అలాగే కొత్త జాబ్ కార్డుల జారీలోనూ ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసేందుకు వీలవుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే రెండో విడతలో భూములు అప్పగించే రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి.. అందులోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచన లు చేస్తున్నారు. మరోవైపు ఒకే చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రభుత్వం సేకరించిన భూములు ఏకీకృతం అవుతాయని, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి ప్రాజెక్టులకు కేటాయించడానికి అనుకూలంగా ఉంటాయని సీఆర్డీఏ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులకు ఒకే చోట భారీ భూమి అవసరమని అధికారులు చెప్తున్నారుమరోవైపు అభివృద్ధి చేసిన ప్లాట్లను వెంటనే అప్పగించాలని రైతులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. ఒకే లేఅవుట్?ను అభివృద్ధి చేస్తే పనులు త్వరగా పూర్తి చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచేందుకు సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

# విజయవాడ - హైదరాబాద్ హైవేపై భారీ రద్దీ

**ఎన్టీఆర్ జిల్లా, జనవరి 19:** సంక్రాంతి సెలవులు ముగిశాయి. పండగ కోసం సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. దీంతో విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారి(చీఎ-65) వాహనాలతో రద్దీగా మారింది. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం వద్ద వాహన రద్దీ నెలకొనడంతో.. వాహనాలు క్యూ కట్టాయి. ఈ మేరకు పోలీసులు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. భారీ వాహనాలను హనుమాన్ జంక్షన్ వద్ద నూజివీడు, మైలవరం మార్గం ద్వారా హైదరాబాద్ వైపు మళ్లిస్తున్నారు. దీని వల్ల మెయిన్ హైవేలో రద్దీ కొంత మేర తగ్గే అవకాశం ఉంది.కాగా.. సంక్రాంతి పండుగ కోసం స్వగ్రామాలకు వెళ్లే సమయంలోనూ ఈ రహదారిపై భారీ రద్దీ నెలకొన్న విషయం తెలిసిందే. హైదరాబాద్ నుంచి ఏపీ వైపు వెళ్లే వాహనాలతో పంతంగి, చౌటుప్పల్ టోల్ గేట్ల వద్ద రద్దీ కారణంగా వాహనాలు ఆలస్యంగా నడిచాయి. ఇప్పుడు సొంతూళ్ల నుంచి హైదరాబాద్?కు తిరిగొచ్చే సందర్భంలో రద్దీ మరింత పెరిగింది. ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, కంచికచర్ల వంటి చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు అదనపు సిబ్బందిని, డైవర్షన్లు అమలుచేసి సాఫీగా ప్రయాణం కొనసాగేలా చర్యలు చేపట్టారు. అలాగే ప్రయాణికులు ఓపికగా ఉండాలని, రద్దీ ఎక్కువగా ఉన్న చోట్ల వేగం తగ్గించి, సురక్షితంగా ప్రయాణం చేయాలని సూచిస్తున్నారు.



# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

**ఢిల్లీ, జనవరి19:** భారతీయ జనతా పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. పార్టీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన నేత నితిన్ నబీన్ ఎంపికైన సంగతి తెలిసిందే. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ (మంగళవారం) ప్రమాణ స్వీకరించనున్నారు. ఢిల్లీలో ఈ కార్యక్రమా నికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ నేతలు చేస్తున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడికగా నితీన్ ఎంపిక చేయడంతో పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు, ప్రధాని మోదీ మంత్రివర్గంలోనూ భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, 55 ఏళ్ల లోపు వయసున్న నేతలకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించబోతున్నారని సమాచారం. ప్రస్తుతం నితీన్ నబీన్ బిహార్ రాష్ట్ర బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు.



# వైసిపి అనేక అక్రమాలకు పాల్పడింది



**ఢిల్లీ, జనవరి19:** ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పూర్ణచంద్ర మాధవ్ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన తాజా ట్వీట్‌పై స్పందించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం ఎన్నో అక్రమాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. అవినీతికి కేవలం లిక్కర్ స్కామ్ మాత్రమే ఉదాహరణ కాదని, అనేక రంగాల్లో అవకతవకలు జరిగాయని మాధవ్ విమర్శించారు. అక్రమాలకు పాల్పడిన వారెవరైనా తప్పించుకోలేరని, వారికి తప్పక శిక్ష పడుతుందని ఆయన స్పష్టం చేశారు.మాధవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోందని, రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని చెప్పారు. అవినీతి వ్యవహారాల్లో పాల్గొన్న వారిపై చట్టం నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. దీనిపై విజ్ఞప్తి చేసిన విజయసాయిరెడ్డి ట్వీట్?కు తాను ఇస్తున్న సమాధానం ఇదేనని మాధవ్ అన్నారు.అదనంగా, భాజపా అంతర్గత వ్యవహారాలపై మాట్లాడుతూ, పార్టీ రీతినుసారం మూడేళ్లకొకసారి జాతీయ అధ్యక్షుడు మారే సంప్రదాయం ఉందని వివరించారు. పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేది బీజేపీయేనని, అందుకే దేశవ్యాప్తంగా పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉన్నదని చెప్పారు. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక నేపథ్యంలోనే తాము ఢిల్లీకి వచ్చినట్టు తెలిపారు.నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగుతోందని మాధవ్ స్పష్టం చేశారు. నితిన్ నబీన్?కు మద్దతుగా ఏపీ బీజేపీ తరఫున రెండు సెట్ల నామినేషన్ పత్రాలు వేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో సెట్లో 20 మంది సభ్యులు ఉన్నారని వివరించారు. సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల దాఖలు, 4 నుండి 6 వరకు ఉపసంహరణ, అనంతరం సాయంత్రం 6 గంటలకు పార్టీ అధిష్ఠానం అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నట్లు చెప్పారు. ఏకగ్రీవం అయితే ముందుగానే ఫలితం రావచ్చని సూచించారు. విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్ వైసీపీ కోటరీను పరోక్షంగా టార్గెట్ చేసినట్లు భావిస్తున్న నేపథ్యం మధ్య, మాధవ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీస్తున్నాయి.

# ప్రేమ పేరుతో మోసం ఆ పోలీస్ ఆఫీసర్‌కు పదేళ్ల శిక్ష

**గుంటూరు జిల్లా, జనవరి 19:** ప్రేమ పేరుతో మోసానికి పాల్పడిన ఓ ఎస్?ఐ కేసులో జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. యువతిని ప్రేమించానంటూ నమ్మించి మోసం చేసిన ఎస్?ఐ రవితేజకు న్యాయస్థానం పదేళ్ల జైలు శిక్ష విధించింది. గుంటూరు జిల్లాలోని నగరంపాలెం పోలీస్ స్టేషన్?లో ఎసచవతీతీచగా విధులు నిర్వహిస్తున్న రవితేజ ఓ యువతిని ప్రేమించినట్టు నటించి మోసం చేశాడు. ఆమెను లైంగికంగా దాడి చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసును విచారించిన 4వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు నిందితుడైన ఎసచవతీతీచకి పదేళ్ల శిక్ష విధించింది. ప్రస్తుతం.. రవితేజ అమృతలూరు పీఎస్?లో ఎసచవతీతీచగా ఉన్నారు. జిల్లా కోర్టు ఇచ్చిన ఈ తీర్పు సంచలనంగా మారింది.ఇదీ ఘటన.2023లో ఎస్?ఐ రవితేజపై ఓ యువతి నగరపాలెం పోలీస్?స్టేషన్?లో ఫిర్యాదు చేసింది. తనను రవితేజ ప్రేమించాడని, పెళ్లి చేసుకోమంటే నిరాకరించి మోసం చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. ఏడాదిన్నరగా రవితేజతో పరిచయం ఉందని, పలుమార్లు అతడి అపార్ట్?మెంట్?కు కూడా తీసుకెళ్లినట్లు ఆమె చెప్పింది. దీంతో పోలీసులు ఎసచవతీతీచపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు అత్యాచార కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఆ ఎస్?ఐ విధులకు రాకపోవడంతో ఉన్నతాధికారులు ఈ అంశాన్ని సీరియస్??గా తీసుకుని.. అతణ్ని సస్పెండ్ చేశారు.యువతి ఫిర్యాదు చేసినప్పటి నుంచి ఎస్?ఐ, అతని కుటుంబ సభ్యులు బెదిరింపులకు పాల్పడినట్లు యువతి వాపోయింది. అయితే.. ఈ వ్యవహారంపై స్పందించిన .. తాను ఎవరినీ మోసం చేయలేదని, యువతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాడు.



# రోహిత్ శర్మ వన్డే కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడినట్లేనా..?

న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ ఘోరంగా విఫలమవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 61 పరుగులు మాత్రమే చేయడంతో, 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆయన స్థానంపై నీలి నీడలు కమ్ముకున్నాయి.టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి పెట్టారు. అయితే, తాజా సిరీస్‌లో ఆయన ప్రదర్శన నిరాశపరచడం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది.కోచ్ గంభీర్ ఎప్పుడూ కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని మొగ్గు చూపుతుంటారు. 2027 ప్రపంచ కప్ నాటికి జట్టును యువతతో నింపాలని ఆయన భావిస్తున్నారు. రోహిత్ వయస్సు రీత్యా ఆయన ఫిట్‌నెస్, ఫామ్‌ను గంభీర్ నిశితంగా గమనిస్తున్నారు. గిల్ సారథ్యంలో కొత్త తరం జట్టును నిర్మించే క్రమంలో సీనియర్లను పక్కన పెట్టే సాహసం గంభీర్ చేస్తారా అనేది ఇప్పుడు ఆసక్తికరం. న్యూజిలాండ్ సిరీస్‌లో విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను నిలబెట్టుకోగా, రోహిత్ మాత్రం తడబడ్డారు. గతంలో దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఇద్దరూ రాణించి విమర్శలకు సమాధానం ఇచ్చారు. కానీ ఇప్పుడు రోహిత్ వరుసగా విఫలమైతే, గంభీర్ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.2027 ప్రపంచ కప్ దక్షిణాఫ్రికా వేదికగా జరగనుంది. దక్షిణాఫ్రికాలోని వేగవంతమైన పిచ్‌లపై రోహిత్ శర్మకు ఉన్న అనుభవం, ఆయన ఆడే 'పుల్ షాట్లు' జట్టుకు ప్లస్ పాయింట్ అవుతాయి. రోహిత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి బౌలర్లకు ఉండే భయం అంతా ఇంతా కాదు. ఈ కోణంలో చూస్తే ఆయన అనుభవం జట్టుకు ఎంతో అవసరం.ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.

# ఒక్క ఫెయిల్యూర్‌తో విమర్శలా..?

- ప్రెస్‌మీట్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్




న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కోల్పోయింది. దీనికితోడు స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఆటతీరు, ఫామ్‌పైనా ఆందోళన నెలకొంది. ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలో దిగిన రోహిత్ ఘోరంగా విఫలమయ్యాడు. చేసిన తప్పు పదే పదే చేస్తూ చేతులారా వికెట్ కోల్పోయాడు. అయితే మ్యాచ్ అనంతరం రోహిత్ ఫామ్, ఫ్యూచర్‌పై కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ప్రెస్‌మీట్‌లో ఆసక్తికర ప్రశ్న ఎదురైంది.మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ ఫామ్ గురించి గిల్‌ను విలేకర్లు ప్రశ్నించారు. దీనికి గిల్, రోహిత్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, ఒక్క సిరీస్ ప్రదర్శన ఆధారంగా అతడి ఫామ్‌ను ప్రశ్నించడం సరైనది కాదని గిల్ బదులిచ్చాడు. 'రోహిత్ భాయ్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సిరీస్ నుంచి అదే రిథమ్ కొనసాగిస్తున్నాడు. ఈ సిరీస్‌లో కూడా రోహిత్‌కు తొలి రెండు మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలే దక్కాయి. కానీ వాటిని భారీ స్కోర్లుగా మార్చలేకపోయాడు. ప్రతి మ్యాచ్‌లోనూ ఓపెనర్లు సెంచరీ సాధించడం కష్టం. కానీ రోహిత్ మాత్రం ఎల్లప్పుడూ దాని కోసమే ప్రయత్నిస్తాడు' అని గిల్ రిప్లై ఇచ్చాడు.ఈ సిరీస్‌లో రోహిత్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఒక్కటీ రాలేదు. మూడు మ్యాచ్‌ల్లో అతడు 20.33 సగటుతో మొత్తం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. తొలి వన్డేలో 26 పరుగులు చేసి ఔటైన రోహిత్, రెండో మ్యాచ్‌లో 24 రన్స్‌కు పెవిలియన్ చేరాడు. ఇక తాజాగా ఇండోర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో 13 బంతుల్లో 11 పరుగులకే ఔట్ అయ్యాడు. ఛేదనలో రోహిత్ వికెట్ భారత్ విజయావకాశాలను దెబ్బతీసింది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ దాదాపు ఎనిమిది నెలల తర్వాత అదే ఏడాది అక్టోబర్‌లో ఆస్ట్రేలియా సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్లో బరిలోకి దిగాడు. ఆ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లో 101.00 యావరేజ్‌తో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ, ఒక సెంచరీ ఉంది. దీంతో రోహిత్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. ఆ తర్వాత డిసెంబర్‌లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌లో 48.67 సగటుతో 146 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తాజాగా జరిగిన కివీస్ సిరీస్‌లోనే రోహిత్ విఫలమయ్యాడు.

# టీ20 వరల్డ్‌కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్..

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్ వేదికగా జరిగే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తికి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నిరాకరించినట్లు తెలుస్తోంది. మెగా టోర్నీకి తక్కువ సమయం ఉండటంతో వేదికల తరలింపు సాధ్యం కాదని బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంలోనే జనవరి 21లోపు భారత్‌కు వచ్చేది రానిది తేల్చుకోవాలని బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో పేర్కొంది. అయితే ఈ విషయంపై ఐసీసీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన అయితే రాలేదు. ఒకవేళ బంగ్లాదేశ్ మొండిపట్టుతో ఉంటే టోర్నీ నుంచి తప్పించనున్నారు. బంగ్లా స్థానంలో తదుపరి ర్యాంక్ కలిగిన స్కాట్లాండ్ జట్టు వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది.ఫిబ్రవరి 7 నుంచి 8 వరకు జరిగే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే భద్రతా కారణాలను సాకుగా చూపుతూ బంగ్లాదేశ్ తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఇంత తక్కువ సమయంలో వేదికలను తరలించడం సాధ్యం కాదని ఐసీసీ చెబుతోంది.అయినా బీసీబీ మొండి పట్టు





వీడటం లేదు. ఈ క్రమంలోనే ఢాకాలో జరిగిన సమావేశంలో బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ జట్టు భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లదని ఐసీసీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇంగ్లండ్, ఇటలీ, నెపాల్, వెస్టిండీస్‌తో గ్రూప్ సీలో ఉన్న బంగ్లాదేశ్.. లీగ్ దశలో భారత్ వేదికగా నాలుగు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 7న కోల్‌కతాలోని ఈడెన్ తమ తొలి మ్యాచ్ లో వెస్టిండీస్‌తో.. ఇదే వేదికగా ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లండ్‌తో బంగ్లాదేశ్ తదుపరి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.ఫిబ్రవరి 17న ముంబైలోని వాఖండే వేదికగా నేపాల్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆ జట్టు ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి బహిష్కరించాలని భారత్ వ్యాప్తంగా డిమాండ్లు రావ డంతో ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను కేకేఆర్ తొలగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆగ్రహంగా ఉన్న బీసీబీ భద్రత పరమైన కారణాలను తెరమీదికి తెచ్చింది.

# మనసు గెలుచుకున్న విరాట్..

భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన వన్డే సిరీస్‌లో టీమిండియాకు ఓటమి ఎదురైనప్పటికీ, మైదానం వెలుపల ఒక అద్భుతమైన సన్నివేశం చోటు చేసుకుంది. న్యూజిలాండ్ చారిత్రాత్మక విజయంలో కీలక పాత్ర పోషించిన డారిల్ మిచెల్‌ను భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అభినందించారు. తనను ఆదర్శంగా భావించే మిచెల్‌కు కోహ్లీ ఒక అమూల్యమైన బహుమతిని అందించాడు. భారత ఆటగాళ్లందరి సంతకాలు ఉన్న తన జెర్సీని మిచెల్‌కు కానుకగా ఇచ్చి తన పెద్ద మనసును చాటుకున్నాడు. ఈ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వన్డే సిరీస్‌లో డారిల్ మిచెల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మూడు మ్యాచ్‌ల్లో ఏకంగా 352 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును దక్కించుకున్నాడు. ఇందులో 8 భారీ సిక్సర్లు, 31 ఫోర్లు ఉన్నాయి. అతని బ్యాటింగ్ సగటు చూస్తే కళ్లు చెదిరిపోవాల్సిందే.. ఏకంగా 176 సగటుతో మిచెల్ పరుగులు సాధించాడు. తన రోల్ మోడల్ అయిన విరాట్ కోహ్లీని కూడా ఈ సిరీస్‌లో మిచెల్ అధిగమించాడు. కోహ్లీ 240 పరుగులు చేయగా, మిచెల్ అంతకంటే వంద పరుగులు ఎక్కువే చేసి కివీస్ సిరీస్ గెలవడంలో ప్రధాన కారకుడయ్యాడు. భారత పిచ్‌లపై ఇంతలా ఎలా రాణించగలిగారని అడిగినప్పుడు, మిచెల్ దీనికి కారణం ఐపీఎల్ అని సమాధానమిచ్చాడు. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల తరపున ఆడిన అనుభవం తనకు ఇక్కడ బాగా పనికొచ్చిందని



చెప్పాడు. భారత వాతావరణం, ఇక్కడి అభిమానుల మధ్య ఆడటం తనకు ఎంతో ఇష్టమని మిచెల్ పేర్కొన్నాడు. అయితే విచారకరమైన విషయం ఏమిటంటే.. 2026 ఐపీఎల్ వేలంలో ఏ జట్టూ అతనిని కొనుగోలు చేయలేదు. కానీ లేటెస్ట్ ఫామ్ చూశాక.. ఎవరైనా ఆటగాడు గాయపడితే మిచెల్‌కు వెంటనే పిలుపు రావడం ఖాయం. సిరీస్ విజయం అనంతరం మిచెల్ ఉద్వేగంగా మాట్లాడాడు. 'భారత్‌ను వారి సొంత గడ్డపై టెస్ట్, వన్డే ఫార్మాట్లలో ఓడించడం మామూలు విషయం కాదు. గతంలో చాలా కివీస్ జట్లు ఇక్కడ పర్యటించాయి, కానీ ఈ టీమ్ సాధించిన ఘనత చాలా ప్రత్యేకం' అని చెప్పాడు. భారత్ వంటి పటిష్టమైన జట్టును వారి గడ్డపై ఓడించడం ప్రతి ఆటగాడికి గర్వకారణమని ఆయన భావించాడు. కోహ్లీ ఇచ్చిన జెర్సీని తన జీవితాంతం గుర్తుంచుకుంటానని, ఇది ఒక గొప్ప జ్ఞాపకమని ఆనందం వ్యక్తం చేశాడు. మైదానంలో ఎంత దూకుడుగా ఉన్నా, బయట విరాట్ కోహ్లీ ప్రవర్తించే తీరు ఎప్పుడూ ప్రశంసనీయం. ప్రత్యర్థి జట్టు ఆటగాడైనా, మంచి ప్రదర్శన చేసినప్పుడు వారిని ప్రోత్సహించడంలో విరాట్ ముందుంటాడు. గతంలో బాబర్ ఆజం, రిజ్వాన్ వంటి ఆటగాళ్లకు కూడా కోహ్లీ తన జెర్సీని బహుమతిగా ఇచ్చాడు. ఇప్పుడు మిచెల్‌కు కూడా జెర్సీని ఇచ్చి, ప్రపంచవ్యాప్తంగా తనకున్న అభిమానుల సంఖ్యను మరింత పెంచుకున్నాడు.

# చరిత్ర సృష్టించిన వీనస్ విలియమ్స్..

అమెరికా టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్ చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ చరిత్రలోనే సింగిల్స్ ఆడిన అత్యంత పెద్ద వయసున్న మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. 45 ఏళ్ల వయసులో ఆమె ఈ టోర్నీ ఆడి ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఈ క్రమంలో ఆమె జపాన్‌కు చెందిన కిమికో డేట్ (44 ఏళ్లు) రికార్డ్‌ను బద్దలు కొట్టింది. వీనస్ విలియమ్స్ ర్యాంక్ 576 కాగా.. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా ఆమె ఈ టోర్నీలో ఆడింది. మహిళల సింగిల్ తొలి రౌండ్ మ్యాచ్‌లో వీనస్ విలియమ్స్ 7 6, 3 6, 4 6 తేడాతో సెర్బియాకు చెందిన ఓల్గా డానిలోవిచ్ చేతిలో ఓటమిపాలైంది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను వీనస్ విలియమ్స్ తృటిలో చేజార్చుకుంది. తొలి సెట్ గెలిచిన ఆమె రెండో సెట్‌లో ఓటమిపాలైంది. మూడో సెట్‌లో 4 0తో ఆధిక్యంలో నిలిచి ఆధిపత్యం చెలాయించింది. కానీ ప్రత్యర్థి ఓల్గా పుంజుకొని వీనస్ విలియమ్స్‌ను మట్టికరిపించింది. 1998లో 17 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియా ఓపెన్‌లోకి అరంగేట్రం చేసిన వీనస్ విలియమ్స్.. తొలి టోర్నీలోనే క్వార్టర్స్‌కు చేరుకుంది. గత 28 ఏళ్లుగా ఆస్ట్రేలియా ఓపెన్ ఆడుతున్నా.. టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. 2003, 2017ల్లో ఫైనల్ చేరినప్పటికీ.. తన సోదరి సెరెనా విలియమ్స్ చేతిలో ఖంగుతిన్నది. తాజా ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీలో వీనస్ సింగిల్స్‌లో ఓడిపోయినప్పటికీ.. ఎకటెరినా అలెక్సాండ్రోవాతో కలిసి డబుల్స్ విభాగంలో పోటీపడుతుంది.పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో అల్కరాజ్ 6 3,7 6(7 6), 6 2 తేడాతో ఆస్ట్రేలియా ప్లేయర్ ఆడమ్ వాల్ట్‌ను ఓడించాడు. జర్మనీకి చెందిన యానిక్ హాన్ఫ్‌మాన్‌తో అతను రెండో రౌండ్‌లో ఆడనున్నాడు.గత నాలుగు ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో అల్కరాజ్‌కు నిరాశే ఎదురైంది. అతను క్వార్టర్ ఫైనల్స్ కూడా ధాటలేదు. గతేడాది నొవాక్ జకోవిచ్ చేతిలో ఓడిన అల్కరాజ్.. అంతకుముందు అలెగ్జాండర్ జ్వెరెవ్ చేతిలో ఖంగుతిన్నాడు. ఈ సారి ఆస్ట్రేలియా ఓపెన్‌లో విజేతగా నిలిస్తే.. ఏడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలుస్తాడు. 24 ఏళ్ల వయసులో రాఫెల్ నాదల్, 23 ఏళ్ల వయసులో బోర్గ్ ఈ ఫీట్ సాధించారు.






# దుల్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల

దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార' . ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.


# వరుణ్‌తేజ్ మూవీ 'కొరియన్ కనకరాజు'



అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ-ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. 'వీడు మన కనకరాజు కాదమ్మో' అంటూ సత్య చెప్పే డైలాగ్‌కు, 'నేను తిరిగొచ్చేశా' అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ ప్రత్యేకంగా హైలైట్ అవుతోంది. ఈ సన్నివేశం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటట్రంల్గ÷న్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లెజెండరీ కంపోజర్ తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. వరుణ్ తేజ్ ? తమన్ కాంబోలో గతంలో వచ్చిన 'తొలిప్రేమ' సినిమా మ్యూజికల్‌గా పెద్ద హిట్ కావడంతో, ఈ సినిమాపై కూడా మ్యూజిక్ పరంగా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ పడకపోవడంతో, 'కొరియన్ కనకరాజు'తో ఆయన బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాలను మేళవిస్తూ రూపొందుతున్న ఈ సినిమా, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందేమో అన్న అంచనాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.

## ఎక్కువ పారితోషికం
# వార్తల్లో నిజంలేదు

పబ్లిక్ లైఫ్ లో ఉండే తారలపై రూమర్లు తప్పవని నటి రష్మిక మందన్న చెప్పారు. కొన్ని రూమర్లు ఎంతగానో బాధిస్తాయని తెలిపారు. అయితే, రూమర్లు సృష్టించే వారు కేవలం వ్యూస్ తో వచ్చే డబ్బు కోసమే ఆ పని చేస్తారని రష్మిక అన్నారు. ఓ చిట్ చాట్ లో అభిమానుల ప్రశ్నలకు జవాబులిస్తూ రష్మిక పలు ఆసక్తికర విశేషాలను పంచుకున్నారు. "మీడియాలో, సోషల్ మీడియాలో వ్యూస్ కోసం కొంతమంది రూమార్లు సృష్టిస్తుంటారు.. నిజం చెప్పాలంటే ఆ వార్తలు కూడా ఎంతోమందిని పోషిస్తున్నాయి. అందుకే బతకనీ లెమ్మని వదిలేస్తా" అంటూ రష్మిక ఓ అభిమానికి జవాబిచ్చారు. 2016 నుంచి ఇప్పటివరకూ ఒకేలా పనిచేస్తున్నానని రష్మిక చెప్పారు. అన్ని భాషల్లో, అన్ని రకాల చిత్రాల్లోనూ నటించాలనేది తన కోరిక అని చెప్పుకొచ్చారు. భాషాపరమైన హద్దులు పెట్టుకోకుండా సినిమాలను ఎంచుకుంటున్నట్లు తెలిపారు. ఒక హీరోయిన్ గా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే తన పని అని, అందరికీ నచ్చేలా వైవిధ్యమైన చిత్రాలు చేయడానికి ప్రయత్నిస్తుంటానని వివరించారు. ఇండస్ట్రీలో ఉన్నవారికి నెగెటివిటీ అనేది కామన్ అని రష్మిక చెప్పారు. నటులు అందరి పైనా ఎప్పుడూ ఏవేవో వార్తలు వస్తూనే ఉంటాయన్నారు. అయితే, ఏదో ఒకరోజు ప్రజలకు నిజం తెలుస్తుందనే ఉద్దేశంతోనే వాటిపై స్పందించడం లేదని వివరించారు. జీవితంలో జరిగిన ప్రతి విషయం నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటూ ముందుకుసాగుతున్నానని తెలిపారు. ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి అంటూ తనపై వచ్చిన రూమర్లపై రష్మిక స్పందించారు. అది నిజమైతే బాగుండని తాను కూడా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. తాను హీరోయిన్ గా నటించే సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమేనని చెప్పారు. ఇండస్ట్రీలోని ముగ్గురు డైరెక్టర్లు అడిగితే తాను హీరోయిన్ కాకున్నా సరే వారి సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమని రష్మిక తెలిపారు. అయితే, ఆ డైరెక్టర్లు ఎవరనేది మాత్రం రష్మిక వెల్లడించలేదు.




# 100 కోట్ల క్లబ్‌లో 'అనగనగా ఒక రాజు'

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'అనగనగా ఒక రాజు' చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న విడుదలైన ఈ సినిమా, కంటెంట్ ఉన్న చిత్రాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారని మరోసారి రుజువు చేసింది. స్టార్‌డమ్ కంటే కథకే ప్రాధాన్యత ఇచ్చే నవీన్, ఈ చిత్రంతో తన మార్కెట్‌ను అగ్రస్థాయికి తీసుకెళ్లారు.

తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లిన ఈ చిత్రం వసూళ్లలోనూ అదే జోరు చూపించింది. మొదటి రోజే రూ. 22 కోట్ల గ్రాస్ సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. కేవలం మూడు రోజుల్లో రూ. 61.1 కోట్లు రాబట్టిన ఈ సినిమా, ఐదు రోజులు పూర్తయ్యేసరికి రూ. 100.2 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్టు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. పెద్ద సినిమాల పోటీ మధ్యలోనూ నవీన్ సినిమా ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం విశేషం.

క్లీన్ కామెడీ, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే భావోద్వేగాలతో దర్శకుడు మారి ఈ చిత్రాన్ని తెరకెక్కించిన తీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా నవీన్ పోలిశెట్టి తనదైన కామెడీ టైమింగ్, డైలాగ్ డెలివరీతో సినిమాకు ప్రాణం పోశారని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. 'ఇదే అసలైన పండగ సినిమా' అంటూ ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ల నుంచి బయటకు వస్తుండటం ఈ సినిమా విజయానికి నిదర్శనంగా



# అందరినీ ప్రేమించే తత్వం భారత్ సొంతం

## ఏఆర్ రహమాన్ వ్యాఖ్యలను విభేదించిన తస్లీమా నస్రీన్



తాను ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయని, మారిన అధికార సమీకరణాలు కూడా అందుకు ఓ కారణం కావొచ్చని ఆస్కార్ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఆ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలను బాలీవుడ్ ప్రముఖులతో సహా అందరూ ఖండిస్తున్నారు. తాజాగా సంచలన రచయిత తస్లీమా నస్రీన్ కూడా స్పందించారు. ఆమె తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు.

ఏఆర్ రెహ్మాన్ మనోవేదనను ఆమె తప్పుపట్టారు. రెహ్మాన్ ముస్లిం వ్యక్తే అని, భారత్‌లో ఆయన ఓ ఫేమస్ వ్యక్తి అని, ఇతర ఆర్టిస్టులకన్నా ఆయన సంపాదన ఎక్కువే అని, బహుశా సంపన్న సంగీత దర్శకుడు అయి ఉంటారని, కానీ ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు రావడం లేదని రెహ్మాన్ ఫిర్యాదు చేస్తున్నారని ఆమె చెప్పారు. బాలీవుడ్‌లో షారూక్ బాద్‌షా అని, సల్మాన్, ఆమిర్, జావిద్ అక్తర్, షబానా అజ్మీ అందరూ సూపర్ స్టార్లే అని ఆమె తెలిపారు. సంపన్నులు, ఫేమస్ వ్యక్తులకు ఎక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉండవని, ప్రాంతం ఏదైనా, కులం ఏదైనా, వర్గం ఏదైనా సమస్య ఉండదని తస్లీమా అన్నారు. కానీ నాలాంటి పేదలకు సమస్యలు ఉంటాయన్నారు. తాను హేతువాదినని, ఎక్కడకు వెళ్లినా సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. కానీ ఏఆర్ రెహ్మాన్‌ను హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, క్రైస్త్రవులు, హేతువాదులు విశ్వసిస్తారని, ఆయన మీద జాలిపడే సందర్భం కాదు అన్నట్లు తస్లీమా నస్రీన్ అన్నారు.